# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శుక్రవారం, నవంబరు 29, 2024


HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## పంచాయతీ భేరి!

**జనవరి 14న నోటిఫికేషన్..**

**ఫిబ్రవరి రెండోవారంలో ఎన్నికలు**

హైదరాబాద్: పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర సర్కారు దృష్టిపెట్టింది. రానున్న సంక్రాంతికి ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసేందుకు ముమ్మర కసరత్తు చేస్తోంది. ఈ మేరకు ఫిబ్రవరి రెండో వారంలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించే అవకాశాలున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా సర్పంచ్ ఎన్నికలను ఒకేరోజు జరిపితే ఎదురయ్యే సవాళ్లను దృష్టిలో ఉంచుకొని మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన సంగతి తెలిసిందే. సర్పంచ్ ఎన్నికలు ముగిశాక జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను నిర్వహించనుంది.




# బాధ్యులను ఉద్యోగం నుంచి తొలగిస్తాం

**విద్యార్థుల భోజనం విషయంలో నిర్లక్ష్యాన్ని సహించం: సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ**

హైదరాబాద్: ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ గురుకులాలు, వసతిగృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో ఉదాసీనంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే ఉద్యోగాల నుంచి తొలగించేందుకూ వెనుకాడబోమని స్పష్టం చేశారు. విద్యార్థులను కన్నబిడ్డల్లా చూసుకోవాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. విద్యార్థుల ఆహారం విషయంలో చోటు చేసుకుంటున్న ఘటనలపై ఇప్పటికే పలుమార్లు జిల్లా అధికారులకు ఆదేశాలు ఇచ్చినా పొరపాట్లు చోటుచేసుకోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్లు తరచూ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాలల్ని తనిఖీచేసి, ఆ నివేదికల్ని ప్రభుత్వానికి అందజేయాలని ఆదేశించారు. "విద్యార్థులకు మంచి విద్య అందించాలన్న ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టాం. పిల్లలకు పౌష్టికాహారం అందించేందుకు డైట్ ఛార్జీలు పెంచాం. విద్యార్థుల విషయంలో సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నా... కొందరు ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాల్జేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అలాంటివారిపై కఠినంగా వ్యవహరించడంతో పాటు బాధ్యులను చట్టప్రకారం కఠినంగా శిక్షిస్తాం. వసతిగృహాల్లో ఆహారం విషయంలో కొందరు వదంతులు సృష్టిస్తూ, తప్పుడు వార్తలను ప్రచారం చేస్తున్నారు. తల్లిదండ్రులను భయాందోళనలకు గురిచేస్తున్నారు. వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలి" అని సీఎం ఆదేశించారు.

**ఆహార భద్రత కమిటీలు..**



విద్యాలయం, వసతిగృహం, అంగన్‌వాడీ స్థాయిలో కలుషిత ఆహార ఘటనలు నిరోధించేందుకు... ప్రభుత్వం తాజాగా ఆహార భద్రత కమిటీలను నియమించింది. కలుషిత ఆహారం, నాణ్యతలోపం ఘటనలు నమోదైనప్పుడు క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి ప్రభుత్వానికి నివేదించేందుకు సంబంధిత విభాగాల పరిధిలో రాష్ట్రస్థాయి కమిటీలను ఏర్పాటు చేసింది.

ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశాలు జారీ చేశారు. ఆహార భద్రత కమిటీలో ప్రధానోపాధ్యాయుడు లేదా ప్రిన్సిపల్ లేదా వార్డెన్‌తో పాటు, అక్కడ పనిచేస్తున్న మరో ఇద్దరు సిబ్బంది సభ్యులుగా ఉంటారు. జిల్లా కలెక్టర్లు ఈ కమిటీలను ఏర్పాటు చేసి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలి. అలాగే మండల, డివిజనల్, జిల్లా స్థాయి అధికారులకు ప్రతి విద్యా సంస్థకు సూపర్‌వైజర్లుగా బాధ్యతలు అప్పగించాలి.

రోజూ భోజనం వండేటప్పుడు అక్కడి స్టోర్‌రూమ్, కిచెన్‌ను పరిశీలించాలి. నాణ్యమైన ఆహార వస్తువులు, వంట గది పరిశుభ్రంగా ఉండేలా చూడాలి. ఆహారం వండినతరువాత తొలుత ఆ భోజనం రుచి చూడాలి. భోజనం నాణ్యతతో ఉంటేనే.. పిల్లలకు వడ్డించేందుకు అనుమతించాలి. ఈ విధులకు సంబంధించిన ఫొటోలు తీసుకుని, వాటిని రికార్డు రూపంలో భద్రపరచాలి. త్వరలోనే ఫొటోలు ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేసేలా యాప్ అందుబాటులోకి రానుంది. అప్పటివరకు ఈ ఫొటోలు జాగ్రత్త చేయాలి.

**టాస్క్‌ఫోర్స్ కమిటీ ఏం చేస్తుందంటే...**

సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆహార భద్రత కోసం ప్రభుత్వం టాస్క్‌ఫోర్స్ కమిటీలను నియమించింది.



## బాలానగర్ సీతాఫలానికి భౌగోళిక గుర్తింపుపై గురి

హైదరాబాద్: మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్‌లో పండే సీతాఫలం భౌగోళిక గుర్తింపు(జీఐ) కోసం దరఖాస్తు చేయాలని శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం నిర్ణయించింది. దీని కోసం ఇప్పటికే అధ్యయనాలు చేపట్టి గణాంకాలు సేకరిస్తుండగా.. ఈ ప్రాజెక్టు కోసం జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు) రూ.12.70 లక్షల సాయం అందించేందుకు ముందుకొచ్చింది. బాలానగర్ అడవుల్లో పుట్టిన సీతాఫలం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాతోపాటు రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు విస్తరించింది. ఆగస్టు చివరి నుంచి నవంబరు చివరి వరకు ఇది ఆ ప్రాంతాల్లోని ప్రజలకు, ప్రధానంగా గిరిజనులకు ఉపాధి కల్పిస్తుంది. రుచి, నాణ్యతకు పేరొందిన బాలానగర్ సీతాఫలాలు తెలంగాణ రాష్ట్రంతోపాటు ఇతర ప్రాంతాలకు ఎగుమతి అవుతుంటాయి. అయితే, విస్తృత ప్రాచుర్యం పొందిన వీటికి పోటీగా హైబ్రిడ్ పండ్లు మార్కెట్లోకి వస్తుండడంతో బాలానగర్ ఫలాల విశిష్టతను కాపాడుకునేందుకు జీఐకి దరఖాస్తు చేయాలని ఉద్యాన విశ్వవిద్యాలయం సంకల్పించి అందుకు అవసరమైన కసరత్తు చేపట్టింది. బాలానగర్ సీతాఫలానికి భౌగోళిక గుర్తింపు వస్తే ఈ రకానికి చట్టబద్ధ రక్షణ కలుగుతుందని తెలంగాణ ఉద్యాన వర్సిటీ వీసీ దండా రాజిరెడ్డి తెలిపారు.

## మూసీపై కేంద్రానికి రేవంత్ తప్పుడు సమాచారం

**మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజం**



హైదరాబాద్: మూసీ బాధితులకు పునరావాసం విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రానికి తప్పుడు సమాచారమిచ్చారని మాజీ మంత్రి టి.హరీశ్‌రావు ధ్వజమెత్తారు. పార్లమెంట్‌లో మా ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు వచ్చిన సమాధానంతో.. రాష్ట్ర కాంగ్రెస్ మోసపూరిత వైఖరి బయటపడిందని, కేంద్రానికి చెబుతున్నది ఒకటి.. ఇక్కడ అమలు చేస్తున్నది మరొకటి అని తేటతెల్లమైందని అన్నారు. తెలంగాణ భవన్‌లో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "భూసేకరణ చట్టం 2013ను అమలు చేస్తున్నామని రేవంత్ పచ్చి అబద్ధాలు చెప్పి.. వారి పార్టీ అధినేత్రి సోనియాగాంధీ సహా సాక్షాత్తు పార్లమెంట్‌నే తప్పుదోవ పట్టించడం సిగ్గుచేటు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుపై ప్రభుత్వం వాస్తవాలను దాచిపెడుతోంది. మూసీ బాధితులకు పరిహారం విషయంలో పార్లమెంట్‌కు చెప్పిన అంశాలపై సీఎంతో చర్చించేందుకు నేను సిద్ధం" అని హరీశ్ ప్రకటించారు. టీవీలోనా.. సచివాలయంలోనా.. అఖిలపక్ష సమావేశంలోనా.. ఎక్కడకు చర్చకు రావాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి


- మిగతా 2వ పేజీలో




## ప్రతీ పథకానికి రేషన్ కార్డు తప్పని సరి

**సూపర్ సిక్స్ పథకాలకూ కార్డు ఉండాల్సిందే**

**ప్రతి ఒక్కరికీ సంక్రాంతిలోపు రేషన్ కార్డు**

అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించింది. వాటిని అమలు చేయడానికి తగిన ప్రణాళికలను రూపొందించే పనిలో ఉంది. అయితే అంతకంటే ముందు ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది.


2లో


## తెరచాటు ఒప్పందం..



# లోక్‌సభలో కొత్త కళ

**గ్యాలరీ నుంచి వీక్షించిన సోనియా**



**పార్లమెంటులోకి వస్తుండగా**

**ఫొటోలు తీసిన అన్న రాహుల్‌గాంధీ**

**ఇండియా కూటమిలో చిచ్చు!**

**కాంగ్రెస్‌కు రబ్బర్ స్టాంపుగా ఉండం**

**పార్లమెంటు స్తంభనపై మమత ఆగ్రహం**

**అతివిశ్వాసంతోనే మహారాష్ట్రలో ఓటమి**

**అనంతరరం యథావిధిగా విపక్ష సభ్యుల నినాదాలు**

**సభను వాయిదా వేసిన స్పీకర్**

న్యూఢిల్లీ: కాంగ్రెస్ నేతలు ప్రియాంక, రవీంద్ర వసంత్ రావు చవాన్ గురువారం లోక్‌సభ సభ్యులుగా ప్రమాణం చేశారు. కేరళలోని వయనాడ్ నుంచి ప్రియాంక, మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి రవీంద్ర ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన విషయం తెలిసిందే. ప్రియాంక విజయంతో నెహ్రూ-గాంధీ కుటుంబానికి చెందిన ముగ్గురు సభ్య లు సోనియా, రాహుల్, ప్రియాంక పార్లమెంటులో ప్రవేశించినట్లయింది. కేరళ సంప్రదాయానికి చెందిన కసావూ చీర ధరించిన ప్రియాంక పార్లమెంటులో ప్రవేశించినప్పటి నుంచీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎంపీలతో పాటు మీడియా ప్రతినిధులు తన వెంట నడుస్తుండగా.. పార్లమెంటులోకి ప్రవేశిస్తున్న ప్రియాంకను సోదరుడు రాహుల్ గాంధీ తన మొబైల్‌లో ఫొటోలు తీశారు. ప్రియాంక రాజ్యాంగం చేతబూని, హిందీ లో ప్రమాణ స్వీకారం చేస్తుండగా


2లో




## అలంపూర్ నంది శిల్పం అరుదైంది

దిల్లీ: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ పట్టణంలోని పురావస్తుశాలలో ఉన్న నంది విగ్రహానికి అరుదైన చరిత్ర ఉందని పురావస్తు పరిశోధకులు ఈమని శివనాగిరెడ్డి తెలిపారు. దిల్లీ ఇందిరాగాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ఆర్ట్స్‌లో 'భారతీయ ఇతిహాసం, చరిత్రలో నంది శిల్పం' అన్న అంశంపై నిర్వహించిన రెండురోజుల జాతీయ సదస్సులో ఆయన గురువారం అలంపూర్ మ్యూజియంలోని ఉమామహేశ్వర శిల్పానికి సంబంధించిన పరిశోధన పత్రాన్ని సమర్పించారు. 11వ శతాబ్దం నాటి కందూరు చోళుల కాలానికి చెందిన నల్లశానపు రాతి నంది శిల్పం లాంటివి భారతదేశంలో మరే ప్రాంతంలోనూ లేవని తెలిపారు.

## విపక్షాలకు కనువిప్పు కలిగేలా రైతు సదస్సు

**రాబోయే నాలుగేళ్లలో రైతుల కళ్లలో కాంతిని చూస్తాం**

**రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల**

**మహబూబ్‌నగర్‌లో ఘనంగా ప్రారంభమైన రైతుపండగ**

మహబూబ్‌నగర్: విపక్షాలకు కనువిప్పు కలిగేలా ఈ నెల 30న 'రైతు సదస్సు' నిర్వహిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా రైతులకు ఇచ్చిన హామీలన్నీ అమలుచేయాలనే తాపత్రయంతో సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నారన్నారు. మూడురోజుల రైతుపండగ గురువారం మహబూబ్‌నగర్ సమీపంలోని అమిస్తాపూర్‌లో ప్రారంభమైంది. అక్కడ 117 స్టాళ్లతో ఏర్పాటు చేసిన వ్యవసాయ ప్రదర్శనను


- మిగతా 2వ పేజీలో


## పది పరీక్షల్లో గ్రేడింగ్ విధానానికి స్వస్తి

**ఈ ఏడాది నుంచి 100 మార్కులకు రాత పరీక్షలు**

**రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం**

**ఉన్నపళంగా మార్పులు చేయడంపై విమర్శలు**



హైదరాబాద్: పదో తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఈ ఏడాది నుంచి గ్రేడింగ్ విధానానికి స్వస్తి పలుకుతూ నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు అంతర్గత పరీక్షలకు 20 మార్కులు.. వార్షిక పరీక్షలకు 80 మార్కులు ఉన్నాయి. ఈ విద్యా సంవత్సరం(2024-25) నుంచే అంతర్గత పరీక్షలకు మార్కులను కేటాయించే విధానాన్ని ఎత్తివేశారు. ఇక ఇంటర్మీడియట్ తరహాలోనే మార్కులు ఇవ్వనున్నారు. విద్యార్థులు మార్కులకు సంబంధించి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని పదో తరగతిలో మార్కులకు బదులు గ్రేడింగ్ విధానాన్ని అమలు చేస్తున్నారు. ఒకానొక దశలో ఇంటర్‌లోనూ ఈ విధానాన్ని తేవాలని భావించారు. కాగా తాజాగా గ్రేడింగ్ ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇకనుంచి ఆరు సబ్జెక్టుల పరీక్షలకు 600 మార్కులు ఉంటాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ వెంటనే పాఠశాల విద్యాశాఖకూ ఆదేశాలిచ్చింది. వచ్చే మార్చిలో జరిగే వార్షిక


- మిగతా 2వ పేజీలో


# కాజీపేటలో కోచ్‌ల తయారీ యూనిట్

**అందుకు అనుగుణంగా వ్యాగన్ పీరియాడికల్ ఓవర్‌హాలింగ్ వర్క్‌షాప్ అభివృద్ధి**

**కార్యాచరణ చేపట్టాలని దక్షిణమధ్య రైల్వే, ఆర్‌వీఎన్‌ఎల్‌కు రైల్వేబోర్డు లేఖ**

**పునర్విభజన హామీల అమలుపై సమీక్ష సందర్భంగా వెలుగులోకి..**



దిల్లీ: కాజీపేటలో ఏర్పాటు చేసిన వ్యాగన్ పీరియాడికల్ ఓవర్‌హాలింగ్ వర్క్‌షాప్‌ను ఎల్‌హెచ్‌బీ, ఈఎంయూ కోచ్‌లను తయారు చేసే యూనిట్‌గా అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన కార్యాచరణ చేపట్టాలని దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్, రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్(ఆర్‌వీఎన్‌ఎల్) సీఎండీలకు రైల్వే బోర్డు సెప్టెంబరు 19న రాసిన లేఖ తాజాగా వెలుగులోకి వచ్చింది. గురువారం కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్‌మోహన్ సమక్షంలో ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని 13వ షెడ్యూల్‌లో పేర్కొన్న అంశాలు తెలంగాణలో ఎంతవరకు అమలయ్యాయన్న అంశంపై సమీక్ష జరిగింది. ఇందులో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు అంశం ఇంకా పెండింగ్‌లో ఉందని ఫిర్యాదు చేసినప్పుడు రైల్వేబోర్డు అధికారులు స్పందించి ఆ దిశగా ఇప్పటికే చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. దక్షిణమధ్య రైల్వే, ఆర్‌వీఎన్‌ఎల్‌కు


- మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
హైదరాబాద్
శుక్రవారం, 29 నవంబరు 2024

## మూసీపై కేంద్రానికి రేవంత్ తప్పుడు సమాచారం

- మొదటిపేజీ తరువాయి

చెప్పాలని సవాల్ విసిరారు. నిబంధనల ప్రకారం నష్టపోతున్న బాధితులను ముందుగా గుర్తించాలని, 60 రోజుల సమయం ఇస్తూ దినపత్రికల్లో నోటీసు ఇవ్వాలని, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని పరిష్కరించాలని... కానీ అలా ఎక్కడా చేయలేదని రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. "ఇవేవీ లేకుండా ఇళ్లు కూలగొట్టి వారికి కేసీఆర్ కట్టించిన డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇచ్చారు. భూసేకరణ చట్టం 2013 కంటే మెరుగైన చట్టాన్ని కేసీఆర్ రూపొందించి అమలు చేశారు. ఆయన కూడా ఒక నిర్వాసిత కుటుంబం నుంచి వచ్చారు కాబట్టి నిర్వాసితుల గురించి ఆలోచించారు. వారికి 121 గజాల స్థలంలో ఐఏవై ఇళ్లు కట్టించాలని 2013 చట్టం చెబితే, కేసీఆర్ దానిని 250 గజాల స్థలం, డబుల్ బెడ్ రూం ఇల్లుగా మార్చారు.

### ఇప్పటికే కూల్చిన ఇళ్లకు బాధ్యులెవరు?

మూసీ విషయంలో ఇప్పుడు కొత్తవి మాత్రమే కూల్చమని చెబుతున్నారు. ఇప్పటికే కూల్చిన ఇళ్లకు బాధ్యులెవరు? వారికి నష్టపరిహారం ఎలా చెల్లిస్తారు? వాళ్లు అనుభవించిన క్షోభ సంగతేమిటి? ఇల్లు కూలుస్తున్నప్పుడు ఓ చిన్న పాప ఇంట్లో నుంచి పుస్తకాలు తెచ్చుకుంటానంటే కూడా ఊరుకోలేదు. వరంగల్ సభలో సీఎం మాట్లాడుతూ.. సోనియా కాళ్లు కడిగి నెత్తి మీద పోసుకుంటా అన్నారు. గతంలో బలిదేవత అని.. ఇప్పుడు తల్లి అంటున్నారు. నిజంగా ఆమె మీద గౌరవం ఉంటే.. భూసేకరణ చట్టం 2013ను అమలుచేయాలి. వచ్చే శాసనసభ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీస్తాం. మూసీ బాధితులకు పూర్తి అండగా ఉంటాం" అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## తెరచాటు ఒప్పందం..

**కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధ్వజం.. ఒకరు గిల్లితే.. మరొకరు ఏడ్చినట్లుందని ఎద్దేవా**


**బీఆర్ఎస్ మాదిరిగా బీజేపీ డ్రామాలు చేయదు, అబద్ధాలు చెప్పదు**

**'కారు' షెడ్డులో ఉన్నా.. దాని తాళాలు 'చేతి'లోనే: బండి సంజయ్**

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: గురివింద చందంగా బీఆర్ఎస్ పార్టీ తీరు ఉందని.. ఆ పార్టీ విధానాన్ని చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన వారిని కాంగ్రెసలోకి.. చేతి గుర్తుపై గెలిచిన వారిని గులాబీ పార్టీలోకి పంపించుకుని మంత్రిపదవులు తీసుకున్నారని.. అప్పుడు ఎవరు ఎవరితో కలిసినట్లు? అనే విషయాన్ని కేసీఆర్ చెప్పగలరా? అని ట్విటర్ వేదికగా ప్రశ్నించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ తెరచాటు ఒప్పందంతో కలిసి పనిచేస్తున్నాయని.. బయటకు మాత్రం మేం గిల్లినట్లు చేస్తాం.. మీరు ఏడ్చినట్లు చేయండి అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. పదేళ్ల పాటు బీఆర్ఎస్ మోసపూరిత విధానాలను అనుసరించిందని, వాటినే ఏడాదిగా కాంగ్రెస్ పాటిస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ వంటి కుంభకోణాలు, కేసుల విషయంలో పురోగతి లేకపోవడమే ఎవరితో ఎవరు కలిసున్నారనేది చెబుతోంది? రైతులను మోసం చేయడంలో, నిరుద్యోగ యువతను నడిరోడ్డుపై నిలబెట్టడంలో, ప్రజల మధ్య గొడవలు పెట్టి రెచ్చగొట్టడంలో, హిందూ సమాజాన్ని నిట్టనిలువునా చీల్చడంలో, కుటుంబ పాలనను ప్రోత్సహించడంలో, అవినీతిని పెంచి పోషించడంలో.. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల ఆలోచన, పరిపాలనలో సారూప్యత ఉందని ఆరోపించారు.ఎవరు, ఎవరి చేతుల్లో ఉన్నారో, ఎవరు సంగీతం వాయిస్తే.. ఎవరు డ్యాన్స్ చేస్తున్నారో ప్రజలకు ఈపాటికే అర్థమైపోయిందని పేర్కొన్నారు. కాగా బీఆర్ఎస్ పార్టీ మాదిరిగా బీజేపీ డ్రామాలు చేయదని, అబద్ధాలు చెప్పదంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. 'బీజేపీ, కాంగ్రెస్ ఎప్పటికీ కలువబోవని చిన్న పిల్లాడిని అడిగినా చెబుతాడు. ఆ మాత్రం పరిజ్ఞానం కూడా ట్విట్టర్ టిల్లుకు లేకుండాపోయింది' అని ఎద్దేవా చేశారు. 'కారు' షెడ్డులో ఉన్నా, దాని తాళాలు ఎవరి 'చేతి'లో ఉన్నాయో అందరికీ తెలుసని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ట్విటర్ వేదికగా వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన కుంభకోణాలపై దర్యాప్తు మందగించడం బీఆర్ఎస్, కాంగ్రెస్ రహస్య ఒప్పందంలో భాగమేనని ఆరోపించారు. ధరణి, గొర్రెల పంపిణీ, కాళేశ్వరం, విద్యుత్తు కొనుగోలు కుంభకోణాలు సహా ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, జన్వాడ ఫాంహౌజ్ కేసులపై దర్యాప్తు ఎందుకు నిలిచిపోయిందో అందరికీ అర్థమైపోయిందని సంజయ్ పేర్కొన్నారు.

## ప్రతీ పథకానికి రేషన్ కార్డు తప్పని సరి



చంద్రబాబు సర్కారు ఇప్పటి వరకు అమలు చేస్తున్న పథకాలు, లబ్ధి పొందుతున్న వారికి కొత్త కండీషన్ పెట్టింది. ఇకపై రాష్ట్రంలో స్టూడెంట్స్‌కి ఫీజ్ రీయింబర్స్‌మెంట్, గృహిణులకు దీపం-2 పథకం వర్తింపజేయాలన్నా..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగిన ప్రతీ ఒక్కరు రేషన్ కార్డు కలిగి ఉండాలని ఏపీ ప్రభుత్వం తేల్చి చెప్పింది. అర్హులైన వాళ్లలో రేషన్ కార్డులు లేని వారికి సంక్రాంతిలోగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్లుగా తెలుగుదేశం పార్టీ వెబ్ సైట్లో పెట్టడం జరిగింది. ప్రభుత్వం ఏదైనా సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే దానికి సంబంధించి ఎవరు అర్హులు అనే విషయాన్ని గుర్తించడం ముఖ్యం. అందుకే ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఇప్పుడు మరో నిర్ణయం తీసుకుంది.రాష్ట్రంలో ఫించన్ తీసుకునే వాళ్ల దగ్గర నుంచి ఫీజ్ రీయింబర్స్‌మెంట్ విద్యార్థులు, దీపం-2 పథకం లబ్దిదారులు తప్పని సరిగా రేషన్ కార్డు కలిగి ఉండాలని నిర్ణయించింది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవి కావాలన్నా రేషన్ కార్డు తప్పనిసరి. ఏపీలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్రాంతి లోపు రేషన్ కార్డు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించినట్లుగా టీడీపీ వెబ్ సైట్లో పెట్టడం జరిగింది. ఇప్పటికే ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియను మొదలుపెట్టింది. అర్హులైన వారు డిసెంబర్ 2 నుంచి 28వ తేది వరకు అప్లై చేసుకోవాలని సూచించింది. ఇప్పటికే రేషన్ కార్డులు ఉన్నవారికి కూడా కొత్త కార్డులు మంజూరు చేయనుంది.

# విపక్షాలకు కనువిప్పు కలిగేలా రైతు సదస్సు

- మొదటిపేజీ తరువాయి



మంత్రులు దామోదర్ రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావులతో కలిసి తుమ్మల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "గత పదేళ్లలో భారాస ప్రభుత్వం రైతులకు ఏం చేసిందో.. 11 నెలల్లో కాంగ్రెస్ సర్కారు ఏవిధంగా ఆదుకుందో రైతుసదస్సులో సీఎం వివరంగా చెబుతారు. ఆయనను వచ్చే ఎన్నికల్లోనూ ఆశీర్వదించాల్సిన బాధ్యత తెలంగాణ రైతులపై ఉంది. మీరు ఆశించిన, ఆశీర్వదించిన ప్రభుత్వం ఇది.. మీరిచ్చిన అధికారాన్ని మీ కోసమే వినియోగిస్తాం. రాబోయే నాలుగేళ్లలో అనుకున్నవన్నీ చేసి మీ కళ్లల్లో కాంతిని చూస్తాం. ఏదైనా పరిస్థితుల దృష్ట్యా ఏ ఒక్కటైనా చేయలేకపోతే రైతుల కాళ్లు పట్టుకుంటాం కానీ.. ఎవరికీ తలవంచం. బూర్గుల రామకృష్ణారావు తర్వాత పాలమూరు బిడ్డకు సీఎం అయ్యే అవకాశం దక్కింది. రాష్ట్ర మంత్రివర్గంలో పూర్తి స్వేచ్ఛ ఉంది" అని పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయం లాభదాయకమని పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతల వెంకటరెడ్డి అన్నారు. 117 స్టాళ్లను ఏర్పాటు చేసి కొత్తరకం విత్తనాలు, ఉద్యాన పంటలు, వినూత్న వ్యవసాయ పరికరాలు, మేలుజాతి పశువులు తదితరాలపై రైతులకు అవగాహన కల్పించారు. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్‌రావు, వ్యవసాయ కార్పొరేషన్ ఛైర్మన్ కోదండరెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు శంకర్, పర్నికరెడ్డి, శ్రీహరి, మేఘారెడ్డి, వంశీకృష్ణ, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి పాల్గొన్నారు.

### ఈ సదస్సులను అన్ని జిల్లాల్లో నిర్వహించాలి: మంత్రి దామోదర్ రాజనర్సింహ

ఇలాంటి గొప్ప సదస్సులను 10 ఉమ్మడి జిల్లాల్లో ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించాలి. 2003-04కు ముందు వ్యవసాయం దండగ అని ప్రచారం జరిగితే నాటి సీఎం వైఎస్ ప్రాజెక్టులను ప్రారంభించి సాగునీటిని అందించి వ్యవసాయం పండగ అని నిరూపించారు. తర్వాత వచ్చిన భారాస ప్రభుత్వం సాగును నిర్లక్ష్యం చేసింది. పాలకుల నిర్ణయాల్లో దార్శనికత, అంకిత భావం ఉండాలి. అలాంటి నిర్ణయాలను సీఎం రేవంత్‌రెడ్డి తీసుకుంటున్నారు.



### అప్పులకు వడ్డీ కడుతూనే రుణమాఫీ చేశాం: మంత్రి జూపల్లి

భారాస ప్రభుత్వం చేసిన అప్పులకు కడుతూనే రైతులకు రూ.18 వేల కోట్లు రుణమాఫీ చేశాం. 10 నెలల్లో రూ.60 వేల కోట్ల వడ్డీ చెల్లించాం. సన్నరకం ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పిస్తున్నాం. ప్రకృతి వైపరీత్యాలు, పంట నష్టానికి బీమా చేయించాం. రైతులకు ఎంతో మేలు చేస్తున్నాం. ఇక్కడ ఏర్పాటుచేసిన స్టాళ్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

# లోక్‌సభలో కొత్త కళ

- మొదటిపేజీ తరువాయి

ఆమె తల్లి, రాజ్యసభ సభ్యురాలు సోనియా, భర్త రాబర్ట్ వాద్రా గ్యాలరీ నుంచి తిలకించారు. భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయతను పాటిస్తానని ఆమె ప్రమాణం చేసినప్పుడు రాహుల్, ఇతర కాంగ్రెస్ సభ్యులు బల్లలు చరిచి హర్షధ్వానాలు చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వయనాడ్ నియోజకవర్గం నుంచి ప్రియాంక 4,10,931 ఓట్ల భారీ మెజారిటీతో గెలిచారు. దీంతో ఉత్తరాదిలోని రాయబరేలీకి రాహుల్ గాంధీ, దక్షిణాదిలోని వయనాడుకు ప్రియాంక ప్రాతినిధ్యం వహిస్తున్నట్లయింది. 1999 నుంచి రాజకీయాల్లో ఉన్న ప్రియాం క తొలుత తన తల్లి సోనియా నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారానికే పరిమితమయ్యారు. 2004లో సోనియాతో పాటు రాహుల్ నియోజకవర్గంలో కూడా ప్రచారం చేశారు. 2009లో ఆమెను అధికారికంగా తూర్పు ఉత్తరప్రదేశ్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా, 2020లో జాతీయ స్థాయిలో ప్రధాన కార్యదర్శిగా నియమించారు. దాదాపు పాతికేళ్లుగా రాజకీయాల్లో ఉన్న ప్రియాంక(52) తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల బరిలో నిలిచి, గెలిచారు. ప్రియాంక 1972 జనవరి 12న ఢిల్లీలో జన్మించారు. 1997లో ఆమె ఢిల్లీకి చెందిన వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాను పెళ్లి చేసుకున్నారు. వారికి ఇద్దరు పిల్లలు రెహాన్, మిరయా ఉన్నారు.

### గందరగోళం, వాయిదా

లోక్‌సభలో ఉదయం 11 గంటలకు ప్రి యాంక, రవీంద్ర ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే అదానీ కుంభకోణం, సంభాల్ హిం సాకాండపై యథాప్రకారం గందరగోళం చె లరేగింది. ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి ప్రవేశించడంతో తొలుత 12 గంటలకు వాయిదా వేసిన స్పీకర్ ఓం బిర్లా తర్వాత శుక్రవారానికి వా యిదా వేశారు. అదానీ సంస్థకు వ్యతిరేకంగా వచ్చిన ఆరోపణలపై చ ర్చించాలన్న కాంగ్రెస్ సభ్యుల డిమాండ్‌ను స్పీకర్ అంగీకరించలేదు. ప్రశ్నోత్తరాల తర్వాత ఈ అంశంపై చర్చించవచ్చని స్పీకర్ చెప్పగా.. సభ్యులు అంగీకరించలేదు.

### కాంగ్రెస్‌కు రబ్బర్ స్టాంపుగా ఉండం: మమత

మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు విపక్ష ఇండియా కూటమిలో లుకలుకలు రేపుతున్నాయి. కాంగ్రెస్ ఆధిపత్య ధోరణిపై పశ్చిమ బెంగాల్ సీఎం, టీఎంసీ అధినాయకురాలు మమతా బెనర్జీ గుర్రుగా ఉన్నారు. ముఖ్యంగా అదానీ వ్యవహారంలో ఏకపక్షంగా పార్లమెంటును స్తంభింపజేయడం ఆమె అసంతృప్తిగా ఉన్నారు. తమ రాష్ట్ర సమస్యలను ప్రస్తావించేందుకు సభలు సజావుగా నడవాలని ఆమె గట్టిగా కోరుకుంటున్నారు. ఇందుకోసం పార్లమెంటులో స్వతంత్రంగా వ్యవహరించాలని భావిస్తున్నారు. కాంగ్రెసకు టీఎంసీ రబ్బర్ స్టాంపుగా ఉండదని తాజాగా తమ ఎంపీలకు తేల్చిచెప్పారు. ఇద్దరం కూటమిలో ఉన్నా.. కాంగ్రెసతో తమకు ఎన్నికల పొత్తు లేదని.. ఆ పార్టీ తీసుకునే ఏకపక్ష నిర్ణయాలను అంగీకరించాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు. అటు మహా వికాస్ అఘాడీలో కీలక పక్షమైన ఉద్ధవ్ శివసేన కూడా కాంగ్రె స్ తీరుపై మండిపడింది. లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో 13 సీట్లు గెలుచుకున్న ధీమాతో అతి విశ్వాసంతో వ్యవహరించిందని.. కానీ పరాజయం పాలైందని శాసనమండలిలో విపక్ష నేత అంబాదాస్ దన్వే అన్నారు.

# కాజీపేటలో కోచ్‌ల తయారీ యూనిట్

- మొదటిపేజీ తరువాయి

రాసిన లేఖను సమావేశం ముందుంచారు. "కాజీపేటకు మంజూరు చేసిన వ్యాగన్ పీరియాడికల్ ఓవర్‌హాలింగ్ వర్క్‌షాప్‌ను రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌గా అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని దక్షిణమధ్య రైల్వే, రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్‌లను రైల్వే బోర్డు 2023 జులై, ఆగస్టుల్లో ఆదేశించింది. ఆధునిక రోలింగ్ స్టాక్ తయారీ, నిర్వహణకు అవసరమైన సామర్థ్యంతో ఈ తయారీ యూనిట్‌ను తీర్చిదిద్దాలని ఇదివరకు చెప్పింది. అయితే ఇప్పుడు ఆ పనులను వేగవంతం చేస్తూ ఆ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను ఎల్‌హెచ్‌బీ, ఈఎంయూ కోచ్‌ల తయారీకి వీలుగా అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ చేపట్టి.. అందుకు ప్రణాళికలు రూపొందించాలి" అని దక్షిణమధ్య రైల్వే, ఆర్‌వీఎన్ఎల్‌ను రైల్వే బోర్డు ఆదేశించింది. దీని ప్రకారం కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తున్నట్లేనని సమావేశంలో హోంశాఖ కార్యదర్శి సమక్షంలో సీఎస్ శాంతికుమారికి రైల్వే బోర్డు అధికారులు చెప్పినట్లు తెలిసింది.

### అక్కడ వ్యాగన్లు, కోచ్‌లు, ఇంజిన్లు తయారు చేయొచ్చు

కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు గురించి గురువారం సాయంత్రం కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను విలేకరులు అడిగినప్పుడు అక్కడ తాము రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అందులో వ్యాగన్లు, కోచ్‌లు, ఇంజిన్లు.. ఏవైనా తయారు చేయొచ్చన్నారు. మూడేళ్ల క్రితమే ఈ విషయం ప్రకటించామని పేర్కొన్నారు.

# పది పరీక్షల్లో గ్రేడింగ్ విధానానికి స్వస్తి

- మొదటిపేజీ తరువాయి

పరీక్షల నుంచే తాజా మార్పులు అమలులోకి వస్తాయి. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5.50 లక్షల మంది పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్నారు. విద్యాసంవత్సరం ప్రారంభమైన ఆర్నెల్ల తర్వాత.. వార్షిక పరీక్షలకు మూడున్నర నెలల ముందు పరీక్షల విధానం మార్చడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.విద్యాహక్కు చట్టం ప్రకారం దేశవ్యాప్తంగా పాఠశాల విద్యార్థులకు నిరంతర సమగ్ర మూల్యాంకన విధానం(సీసీఈ) అమలవుతోంది. రాష్ట్రంలో దాన్ని 2011 నుంచి అమలు చేస్తున్నారు. ఆ ప్రకారం అంతర్గత పరీక్షలకు(ప్రాజెక్టులు, రాతపనికి) 20 మార్కులు, వార్షిక పరీక్షలకు 80 మార్కులు ఇస్తున్నారు. ముఖ్యంగా ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు 20కి 20 మార్కులు వేస్తుండగా.. ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రం నిక్కచ్చిగా వ్యవహరిస్తున్నారు. ఇప్పుడు అంతర్గత పరీక్షలకు మార్కులుండవు. ఒక్కో సబ్జెక్టు పరీక్ష 100 మార్కులకు ఉంటుంది. సైన్స్‌లో భౌతిక, జీవశాస్త్రాలున్నందున ఒక్కో దానికి 50 మార్కుల చొప్పున కేటాయిస్తారు.

### ఇప్పుడా పరీక్షల విధానం మార్చేది?

ఇలాంటి నిర్ణయాలను విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ప్రకటిస్తే విద్యార్థులు మానసికంగా సిద్ధమవుతారని, కేవలం పరీక్షలకు 4 నెలల ముందు వెల్లడించడంపై విద్యారంగ నిపుణులు, కొందరు హెచ్‌ఎంలు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. పాఠశాల విద్యాశాఖ నుంచి ఆగస్టు 19న



ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా.. మూడు నెలల 10 రోజులకు నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఇప్పటికే 80 మార్కులకు సమ్మేటివ్ అసెస్‌మెంట్(ఎస్ఏ-1) పరీక్షలు పూర్తయ్యాయి. 'దాదాపు సిలబస్ పూర్తయింది. ఒక్కో సబ్జెక్టుకు 4 ప్రాజెక్టుల చొప్పున మొత్తం 7 సబ్జెక్టులకు 28 ప్రాజెక్టులు పూర్తిచేయించాం. వాటికి ఎంతో సమయాన్ని కేటాయించారు. ఇప్పుడు కీలక మార్పులు చేయడం మంచిది కాదు.. ఉత్తీర్ణతపైనా ప్రభావం పడుతుంది' అని రంగారెడ్డి జిల్లాకు చెందిన హెచ్‌ఎం ఒకరు తెలిపారు.

సీబీఎస్ఈ ఎలాంటి మార్పులు చేసినా విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే ప్రకటిస్తుంది. అందుకు భిన్నంగా విద్యాశాఖ అధికారులు వ్యవహరిస్తుండటంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు పది పరీక్షల్లో ప్రశ్నపత్రం, సెక్షన్లు, ఏ ప్రశ్నకు ఎన్ని మార్కులో విద్యార్థులకు తెలుసు. పరీక్షల విధానం మార్చిన విద్యాశాఖ ప్రశ్నపత్రం స్వరూపాన్ని మాత్రం విడుదల చేయకపోవడం గమనార్హం.

### ప్రభావం ఇలా..

ఇప్పటివరకు గ్రేడింగ్ విధానం ఉండటంతో పరీక్షల ఫలితాల వెల్లడి తర్వాత కొన్ని వేల మంది మాత్రమే పునర్మూల్యాంకనం, పునఃలెక్కింపునకు దరఖాస్తు చేస్తున్నారు. కనీసం 9 మార్కులు కలిస్తే తప్ప గ్రేడ్ మారదని భావించి విద్యార్థులు పునర్మూల్యాంకనానికి ఆసక్తి చూపడం లేదు. ఉదాహరణకు సైన్స్‌లో 80-89 మార్కులకు ఏ2 గ్రేడ్ ఇస్తారు. ఒక విద్యార్థికి 80 మార్కులు వస్తే అది ఏ1గా గ్రేడ్(90-100 మార్కులు) మారాలంటే కనీసం 90 మార్కులు తెచ్చుకోవాలి.

ఇప్పటివరకు బాసర ఆర్‌జీయూకేటీలో పదో తరగతి గ్రేడ్ల ఆధారంగా ఇంటిగ్రేటెడ్ బీటెక్(రెండేళ్లు ఇంటర్, నాలుగేళ్లు బీటెక్) సీట్లు కేటాయిస్తారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారికి 0.4 శాతం అదనంగా కలిపి సీట్లు ఇస్తారు. ఉదాహరణకు ప్రైవేట్ పాఠశాల చదివిన విద్యార్థికి 10 జీపీఏ వచ్చింది అనుకుందాం.. ప్రభుత్వ పాఠశాలలో 9.6 గ్రేడ్ తెచ్చుకున్నా దానికి 0.4 కలిపి 10 జీపీఏగా లెక్కిస్తారు. ఇప్పుడు గ్రేడింగ్ విధానాన్ని తీసివేస్తున్నందున ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎన్ని మార్కులు అదనంగా కలుపుతారో నిర్ణయించాల్సి ఉంటుంది. 6-9 తరగతుల్లో అంతర్గత మార్కు(20)ల విధానం అమలవుతోంది. ఇక 1-5 తరగతులకు కూడా 50 మార్కులకు అంతర్గత పరీక్షలు, 50 మార్కులకు చివరి పరీక్షలు ఉంటాయి. ఆ తరగతులపై విద్యాశాఖ ఎలాంటి నిర్ణయాన్ని ప్రకటించలేదు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం, 29 నవంబరు 2024

# అభివృద్ధి పనుల నాణ్యత ప్రమాణాలపై జీహెచ్ఎంసీ అధికారులతో సమీక్ష సమావేశం

## పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



శేరిలింగంపల్లి, నవంబర్ 28(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి సర్కిల్ మరియు చందానగర్ సర్కిల్ పరిధిలోని పలు డివిజన్ల లో కాలనీ లలో చేపట్టిన నాసిరకంతో సిసి రోడ్లను నిర్మించిన విషయమై జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ క్వాలిటీ విభాగం అధికారులు ఎస్ఈ అశోక్ రెడ్డి, ఈఈ ఇందిరా బాయ్, శేరిలింగంపల్లి డీఈ వినయ్ దత్ , చందానగర్ డీఈ రమేష్ తో వివేకానంద నగర్ లోని పీఏసీ చైర్మన్ ఆరరికెపూడి గాంధీ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి సర్కిల్ మరియు చందానగర్ సర్కిల్ పరిధిలోని పలు డివిజన్ల లో పలు కాలనీ లలో చేపట్టిన నాసిరకంతో సిసి రోడ్లను నిర్మించడం చాలా బాధాకరం, నాసిరకం ,నాణ్యత ప్రమాణాలు పాటించక రోడ్లు నిర్మించడం, కొత్తగా నిర్మించిన రోడ్లు నాసిరకం పనుల వలన 6 నెలల లోపే దెబ్బతినడం పట్ల ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ప్రజాధనం దుర్వినియోగం అవుంతుందని చైర్మన్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. నాసిరకం పనులు చేసిన కాంట్రాక్టర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని, బ్లాక్ లిస్ట్ లో పెట్టి అట్టి వారికి మళ్ళీ పనులు అప్పగించకూడదని, ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని గాంధీ తెలిపారూ. అధికారుల పర్యవేక్షణ లోపించడం వల్ల ఇటువంటి పరిస్థితులు నెలకొన్నాయని, అధికారుల తీరు మార్చుకోవాలని, మౌలిక వసతులు కల్పించే క్రమంలో అధికారులు పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండలని ఇటాంటి పనులు మళ్ళీ పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని గాంధీ అధికారులకు తెలిపారు. కాంట్రాకర్లు జీహెచ్ఎంసీ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులలో నాణ్యతను నిర్వహించకపోవడాన్ని జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ సిబ్బంది పర్యవేక్షణలో పనులను సమీక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, నాసిరకం పనుల్లో వాస్తవాలను చర్చించడం నాకు బాధాకరం అన్నారు. ఆన్ లైన్ టెండర్లలో కాంట్రాక్టర్లు మోజర్ రోడ్ల పనులను అంచనా వ్యయంలో 25% కంటే తక్కువ ఖర్చు చేస్తున్నారు. కాంట్రాక్టర్లు తమ లాభాల కోసం చూస్తున్నారు. టెండర్‌లో పేర్కొన్న స్పెసిఫికేషన్‌ల ప్రకారం పనులలో నాణ్యతను నిర్వహించడం లేదని వీడీసీసీ రోడ్లు వేసే సమయంలో కాంక్రీట్‌ను ఉపయోగించాలని భావించి అంతకంటే తక్కువ కాంక్రీట్ మిశ్రమంలో ఉపయోగిస్తున్నట్లు నా దృష్టికి వచ్చినదని, ఇసుకను ఉపయోగించాలి, కానీ వారు రోబో ఇసుకను ఉపయోగిస్తున్నారు. దీంతో సీసీ రోడ్లు వేసిన ఆరు నెలలకే పాడైపోతున్నాయి. అంచనా వేసిన సమయానికి ముందే రోడ్డులు ఎత్తు తగ్గిపోయి చెడిపోతున్నాయని అన్నారు. నిర్మాణ పనులలో నాణ్యతను నిర్ధారించడానికి తక్షణ చర్యలు ఎంతైనా అవసరమని గాంధీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం క్వాలిటీ విభాగం అధికారులు ఎస్ఈ అశోక్ రెడ్డి, ఈఈ ఇందిరా బాయ్, శేరిలింగంపల్లి డీఈ వినయ్ దత్ , చందానగర్ డీఈ రమేష్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి కార్యక్రమం రామంతపూర్ మెయిన్ రోడ్డు లో గల పూలే విగ్రహానికి రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు మాట్లాడుతూ ఫులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించాడు. అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడన్నారు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ఈ జంట ఉన్నారన్నారు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయనే అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు పాటుపడిన వ్యక్తి అని కొనియాడారు కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకటరావు, సీనియర్ నాయకులు ముత్తినేని జగదీష్, రేవు నరసింహ కురుమ, ఉలుగొండ నారాయణదాసు, తాళ్ల మంగ గౌడ్, వీణ, కందకట్ల దయానంద్ రెడ్డి, వేముల తిరుపతయ్య,శీలం సోమశేఖర్, కామేశ్వరరావు, తమ్మలి రవి, దర్శనాల సుధాకర్, డివిజన్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అణగారిన వర్గాల అభ్యున్నతికి జ్యోతిరావు పూలే కృషి

### బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కానుగుల మహేష్

ఇబ్రహీంపట్నం: నవంబర్ 28 వాయిస్ టుడే: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఇబ్రహీంపట్నంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి నిర్వహించారు. గురువారం జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో కానుగుల మహేష్ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, విద్య అభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త, మహనీయుడు, మహాత్మ జ్యోతిరావు పూలే అని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కానుగుల మహేష్ కొనియాడారు. సమాజంలో కుల వివక్ష అంటరానితనం పై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాల హక్కులు మహిళలకు చదువుకొని అవకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త సామాజిక ఉద్యమకారులు మార్గదర్శి మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భర్తాకి రాజు, చింతకింది జంగయ్య, నిట్టు మహేష్ చందు కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఉసేన్, పుష్ప, నాగమ్మ, స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

## పార్కు మరమ్మత్తుల పనులను ప్రారంభించిన కార్పొరేటర్ సామల హేమ



సికింద్రాబాద్, నవంబర్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి): మహ్మద్ గూడలో ని రెడ్ క్రాస్ హాస్పిటల్ ప్రక్కన గల జి హెచ్ ఎం సి పార్క్ మరమ్మత్తుల పనులను కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ గురువారం రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 3 లక్షల రూపాయల వ్యయంతో పనులు చేపట్టినట్లు తెలిపారు. పార్కు కు వచ్చే పాదచారులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జిమ్ ఏర్పాటు చేశామని, పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కలిగేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ సూపర్వైజర్ సురేష్, బిఆర్ఎస్ నాయకులు కరిమ్ లాలా, అజీమ్, శైలెందర్, గౌస్, లలిత, సరోజినీ, విజయ, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి

సికింద్రాబాద్,నవంబర్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి): మహాత్మా జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి పురస్కరించుకుని, తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి లు మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు, ఆయన చూపించిన మార్గ దర్శకత, ముఖ్యంగా విద్య, సామాజిక సమానత్వం, దళిత, పేద, మహిళల హక్కుల పరిరక్షణలో చేసిన విప్లవాత్మక కృషి అన్నారు. మహాత్మా పూలే ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యత, సమాజంలో సామాజిక సమానత్వం అణగారిన వర్గాల అభివృద్ధికి మనం కృషి చేయాలని తెలిపారు. అనంతరం టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డిమాట్లాడుతూ "పూలే ఆదర్శాలు ఈనాటి యువతకు ప్రేరణగా నిలుస్తాయాన్నారు. విద్య, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందనీ అన్నారు.



## మహాత్మా జ్యోతిరావు పూలే కి ఘనమైన నివాళి

### సమానత్వం న్యాయం కోసం కృషి చేయాలి

### బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి



సికింద్రాబాద్, నవంబర్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి): సమాజంలో కుల వివక్ష, అంటరానితనం వంటివి నిర్మూలించడానికి అహర్నిశలు కృషి చేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అన్నారు. మహాత్మ జ్యోతిబా పూలే 134 వర్ధంతిని పురస్కరించుకుని గురువారం సైనిక్పురి చౌరస్తాలో ఆయన విగ్రహానికి గణేష్ చారి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. వెనుకబడిన,బడుగు, బలహీన వర్గాలకు హక్కులు కల్పించడం మహిళలకు విద్యావకాశాలు అందించడంలో ఆయన చేసిన కృషి అపూర్వమైనదని కొనియాడారు. ఆయన ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని, మనం కూడా సమానత్వం, న్యాయం కోసం కృషి చేయాలని కోరారు.పూలే ఆశయాలు నేటికీ సమాజానికి ఎంత అవసరమని సూచించారు.ఈకార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ శ్రీదేవి, స్వర్ణ, రాజు, పవన్, అవినాష్, వంశరాజ్, మల్లేష్, సత్యం పాల్గొన్నారు.

## నాచారం డీజన్లో 10,000 మంది బిజెపి సభ్యత్వం నమోదు



సికింద్రాబాద్, నవంబర్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి): దేశ వ్యాప్తంగా బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా నాచారం డివిజన్ లో 10000 ల మంది బిజెపి సభ్యత్వం నమోదు చేయించినట్లు బీజేపీ నాచారం డివిజన్ అధ్యక్షులు తెలియ చేశారు, క్రియ శీల యాక్టీవ్ మెంబర్షిప్ 60 మంది వరకు తీసుకోవడం జరిగిందని తెలిపారు, డివిజన్ లోని ప్రతి బీజేపీ కార్యకర్త, సీనియర్ నాయకుల సమన్వయము తో ఇన్ని మెంబర్షిప్ లు చేయించడం జరిగిందని ప్రతి ఒక్కరు ఎంతో ఉత్సాహం తో సభ్యత్వ నమోదు పక్రియ కార్యక్రమం లో పాల్గొన్నారని అందరికీ కృతజ్ఞతలు తెలియచేసారు.

## గురుకుల విద్యార్థుల ప్రాణాలతో ఆడుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం

కూకట్పల్లి, నవంబర్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి): గత ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఏ విధంగా ఆడుకుందో, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుందనీ మధ్యాహ్న భోజనం వల్ల ఫుడ్ పాయిజన్ అయి ఎంతోమంది విద్యార్థులు అస్వస్థకు గురైనా ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా పట్టించుకోవడం లేదనీ, గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఆత్మహత్యలను నిరసిస్తూ గురువారం రోజు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కూకట్పల్లి విభాగ్, కూకట్పల్లి జిల్లా ఆధ్వర్యంలో కూకట్పల్లి జిల్లా కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి , కూకట్పల్లి విభాగ్ కన్వీనర్ ఆత్మకూరి శ్రీనాథ్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేని భోజనం అందిస్తున్నారని, ప్రభుత్వం కానీ, అధికారులు కానీ స్పందించడం లేదన్నారు. ఇప్పటికే 51 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారనీ, ఒకే సంవత్సరంలో 886 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ ఐ అస్వస్థతకు గురయ్యారనీ, ఒక సంఘటన మరవకముందే మరో సంఘటన జరుగినా, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అసలు కనీస సోయి లేకుండా ఉన్నట్లు వ్యవహార శైలి కనిపిస్తుందన్నారు. వెంటనే సీఎం రేవంత్ రెడ్డి స్పందించి హాస్టళ్ల లో జరుగుతున్న ఘటనల పైన విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య,భోజనం అందించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ డిమాండ్ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడమటి భరత్ రెడ్డి, ఆయుష్, కూకట్పల్లి నగర కార్యదర్శి ధనంజయ్, రాఘవేంద్ర, గణేష్, చరణ్, ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.





## నాచారంలో వాల్యూ జోన్ - హైపర్ మార్ట్ ప్రారంభించిన సినీ హీరో బాలకృష్ణ

సికింద్రాబాద్, నవంబర్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి): నాచరం లో నూతనంగా అతిపెద్ద షాపింగ్ మాల్ వాల్యూ జోన్ – హైపర్ మార్ట్ సిద్ధమైంది. హైపర్మార్ట్ బ్రాండ్ అంబాసిడర్గా హైపర్మార్ట్తో అనుబంధం ఉన్న ప్రముఖ నటుడు, రాజకీయ నాయకుడు నందమూరి బాలకృష్ణ గురువారం రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా వాల్యూజోన్తో గల అనుబంధం గురించి నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ, "వాల్యూజోన్ ఖచ్చితంగా గొప్ప రిటైల్ ఫార్మాట్ అని దాని ఉత్పత్తుల శ్రేణి, షాపింగ్ అనుభవం సాటిలేని రీతిలో హైదరాబాద్ కు గర్వకారణంగా మారుతోందన్నారు. వాల్యూజోన్లోని కలెక్షన్లు, బ్రాండ్లు ఆహ్లాదకరమైన సమయం వినియోగదారుల కోసం వేచి ఉన్నాయన్నారు. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఫ్యాషన్, కిరాణా సరుకులు, ఫుట్వేర్, లగేజ్, ఫర్నిషింగ్, స్టేషనరీ, సాధారణ సరుకులతో పాటు ప్రఖ్యాతి గాంచిన ప్రపంచ భారతీయ బ్రాండ్లను వినియోగ దారులకు అందించడం పై దృష్టి సారించి, ఒకేచోట సమగ్ర రిటైల్ షాపింగ్ అనుభవాన్ని అందిస్తోందన్నారు. నాచారంలో ప్రారంభించిన వాల్యూజోన్ హైపర్ మార్ట్ను పరిసర ప్రాంతాల వారు అనేక రవాణా మార్గాల ద్వారా సులభంగా చేరుకోవచ్చనీ. ఇది కుటుంబాలకు ఆదర్శవంతమైన షాపింగ్ గమ్యస్థానంగా మారుతుందన్నారు. రాయితీ బ్రాండెడ్ ఉత్పత్తుల ద్వారా వినియోగదారులు రోజంతా షాపింగ్ చేయ గలిగేలా ఫ్యాషన్, ఆహారం, వినోదాలతో కూడిన ప్రత్యేకమైన రిటైల్ అనుభవాన్ని ఆస్వాదించడానికి ఔట్లెట్మాల్గా రూపొందించ బడుతోందన్నారు.



## బీరం ఇంద్రారెడ్డి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పట్నం మహేందర్ రెడ్డి

కూకట్ పల్లిబీ నవంబర్ 28(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని నరేన్ గార్డెన్ లో బీరం ఇంద్రారెడ్డి కుమార్తె వివాహానికి ఎమ్మెల్సీ, మండలి చీఫ్ విప్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కాంటెస్ట్ ఎమ్మెల్యే బి.సంజీవరావు, గ్రేటర్ హైదరాబాద్ మాజీ సంయుక్త కార్యదర్శి ఎర్రవల్లి అశోక్ చారి, మేకల మైకెల్, లక్ష్మీనారాయణ, రాజా ముదిరాజ్, కొమ్ము బాబురావు, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్



కూకట్‌పల్లి, నవంబర్ 28(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజక వర్గంలోని వివిధ డివిజన్ లకు చెందిన 3 ముగ్గురు బాధితులకైన గణపతి-బేగంపేట్, దేవి పార్వతి-కేపిహెచ్బి, పురుషోత్తం రెడ్డి- కూకట్ పల్లి ప్రాంతాలకు చెందిన కుటుంబాలకు చెందిన లబ్ధిదారులకు రూ.1, లక్షల 52,500 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ బాలానగర్ కార్యాలయంలో , గురువారం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఆశా జ్యోతిలా ఉపయోగపడు తుందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, ప్రకాష్ ముదిరాజ్, సుధాకర్ రెడ్డి, అస్లాం, పిల్లై అరుణ్, బాలరాజు, కృష్ణ, అరుణ్, పర్వేజ్ , నరేందర్, శివ, రావుస్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# డిపో మేనేజంపై చర్యలు తీసుకోవాలి



తొర్రూరు, నవంబర్ 28 వాయిస్ టుడే : తొర్రూరు ఆర్టీసీ డిపో లో అయ్యప్ప మాలాదారులకు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు చేస్తూ అవమానిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, వారికి వత్తాసు పలుకుతూ అయ్యప్ప భక్తులు పట్ల దురుసుగా ప్రవర్తించిన తొర్రూరు డిపో మేనేజర్ ను సస్పెండ్ చేయాలని ఈరోజు బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ (%=వీ%) వరంగల్ గార్కి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈకార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ మాట్లాడుతూ అయ్యప్ప మాలాదారులకు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు చేయడం అవమానకరం అని,ఇది ముమ్మాటికీ యావత్ హైందవ సంస్కృతి సాంప్రదాయాలను,ఆచార వ్యవహారాలను అవమానించడమేనని,కఠిన నియమాలతో ఎంతో నిష్టగా పవిత్ర ధీక్షలో ఉన్న అయ్యప్ప మాలాదారులకు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు చేయడం అయ్యప్ప భక్తుల విశ్వాసాన్ని నమ్మకాన్ని,ధీక్షను అపవిత్రం చేయడమేనని, అయ్యప్ప భక్తుల పట్ల దురుసుగా ప్రవర్తించిన డిపో మేనేజర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని, అయ్యప్ప మాలాదారులకు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు చేసిన సిబ్బంది ని వెంటనే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పాలన లో హిందువులు అడుగడుగునా అవమానాలు ఎదుర్కొంటున్నారని, హైందవ ధర్మాన్ని అవమానించిన ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదని, ఈరోజు తొర్రూరు అయ్యప్ప భక్తుల్లో చైతన్యం వచ్చి డిపో ఎదుట ఆంధోళన చేయడం శుభసూచకం అని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని డిపోలలో అయ్యప్ప మాలాదారులకు బ్రీత్ ఎనలైజర్ పరీక్షల నుంచి మినహాయింపు ఇస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసి హిందువుల మనోభావాలను గౌరవించాలని, అయ్యప్ప భక్తుల కు భేషరుతుగా క్షమాపణలు చెప్పాలని, ఘటనపై సమగ్ర విచారణ జరిపి తొర్రూరు డిపో మేనేజర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో హిందూ ఆలయ సంరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మార్క సునీల్,వీహెచ్పీ వరంగల్ విభాగ్ కార్యదర్శి శ్రీరాం ఉదయ్ కుమార్,వీహెచ్పీ వరంగల్ నగర సహాయ కార్యదర్శి ఎడెల్లీ సందీప్, బీజేపీ తొర్రూరు ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్,బీజేవైఎం మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్,బీజేవైఎం మానుకోట జిల్లా కాలేజీ అవుట్ రీచ్ కన్వీనర్ నూకల నవీన్,మండల నాయకులు పప్పుశెట్టి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## మియాపూర్ డివిజన్‌ను అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దుతా

### జీహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్

శేరిలింగంపల్లి, నవంబర్ 28(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని విలేజ్ లో తలెత్తిన డ్రైనేజీ సమస్యను వాటర్ వర్క్స్ డీసీఎం వెంకటేశ్వర్లు స్థానిక నాయకులతో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ జీహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మియాపూర్ విలేజ్ లో తలెత్తిన భూగర్భ డ్రైనేజి సమస్యను సివరేజ్ బోర్డు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని, డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించి మియాపూర్ విలేజ్ వాసులకు అందుబాటులోకి తెచ్చే విధంగా పనులు వేగవంతం చేయాలని కోరారు. పలు కాలనీలలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకుని ప్రత్యేక చొరవతో మియాపూర్ డివిజన్ లో భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని, ఏ చిన్న సమస్య నా దృష్టికి వచ్చినా తప్పకుండా పరిష్కరిస్తామని, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ సహకారంతో మియాపూర్ డివిజన్ పరిధిలోని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ, కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతూ ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ సునీత, వర్క్ ఇన్స్పెక్టర్ లింగయ్య, స్థానిక నాయకులు మహేందర్ ముదిరాజ్, రామచంద్ర గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, సాయి గౌడ్, సతీష్ చారి,తదితరులు పాల్గొన్నారు.



## ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావులు ఉన్నారు. జిల్లాలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కొరకు భూసేకరణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో జిల్లా కలెక్టర్ వలిగొండ మండలంలో రెడ్ల రేపాక గ్రామ పరిధిలో ఇంటిగ్రేట్ స్కూల్ నిర్మాణం కొరకు ప్రభుత్వభూమిని గురువారం, భువనగిరి స్థానిక ఎమ్మెల్యే,కలెక్టర్, చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి తో కలిసి సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... అనువుగా ఉన్న స్థలాన్ని పరిశీలిస్తూ ఇట్టి స్థలంపై ఎటువంటి అభ్యంతరాలు ఉండకూడదని, సర్వే నెంబర్ల వారీగా నివేదిక త్వరితగతిన అందజేయాలన్నారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



తొర్రూరు, నవంబర్ 28 వాయిస్ టుడే : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో నర్సింగరావులు అన్నారు. గురువారం మండలంలోని వెలికట్ట ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఎంఈఓ మహంకాళి బుచ్చయ్యతో కలిసి తహసీల్దార్, ఎంపీడీఓ లు తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యత పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని, ఏ రోజు ఏమి వండుతారో ప్రదర్శనకు ఉంచాలని హెచ్ఎం ఉమాదేవి కి సూచించారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఎంపీడీఓ లు మాట్లాడుతూ....ప్రభుత్వ పాఠశాలలకు సరఫరా చేస్తున్న బియ్యం వల్లే అన్న ముద్దగా మారుతుందని, పాఠశాలలకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని పౌరసరఫరాల శాఖ అధికారులకు తెలియజేస్తామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు ఉమాదేవి, శ్రీనుబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## అంటరానితనాన్ని రూపు మాపటం కోసం అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త

### జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

కూకట్‌పల్లి, నవంబర్ 28(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భముగా గురువారం జనసేన పార్టీ 5 వ ఫేస్ ఆఫీసులో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ సామాజిక ఉద్యమకారులు తత్వవేత్త సంఘ సేవకులు మహిళల విద్య కోసం, అణగారిన వర్గాల వారి హక్కుల కోసం, వారి సాధికారత కోసం, అంటరానితనాన్ని రూపు మాపటం కోసం తన జీవితాంతం కృషి చేశారని, సామాజిక అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేశారని, అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలేని, భారత దేశంలో మహిళల విద్య కోసం మొట్టమొదటి పాఠశాలను నెలకొల్పి మహిళలను విద్యావంతులుగా తయారుచేశారని కొనియాడారు. ఈ కార్యక్రమములో కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్, అటుమూరు మోహన్, పోలే బోయిన శ్రీనివాస్, శంకర్ రావు, గంటా నవీన్, గోపి, పులగం సుబ్బు, వీర మహిళలు గాలి అనిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే

### - యాదాద్రి భువనగిరి జిల్లా బిసి సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):-వెనుకబడిన తరగతుల బలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని, ఆయన అడుగుజాడల్లో బడుగు బలహీన వర్గాల నేటి యువత నడిచి దేశానికి ఆదర్శప్రాయులు కావాలని యాదాద్రి భువనగిరి జిల్లా బిసి సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమములో బిసి సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి, ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య, ఉద్యోగ సంఘాల రాష్ట్ర నాయకులు మాటూరి అశోక్ , పిసిసి మాజీ సభ్యుడు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, మాజీ కౌన్సిలర్ కుక్కదుగు సోమయ్య, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ అవేజ్ చిస్తి,బీసీ సంఘం నాయకులు వెంకటేష్, గాజుల క్రాంతి కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బట్టు రామ చంద్రయ్య, నరాల జంగయ్య, పెంట ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్ ముదిరాజ్, గాజుల క్రాంతి కుమార్, వడిచర్ల కృష్ణ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడూరి నరసింహ, కూర శివకుమార్, తదితర బీసీ కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరై జ్యోతిరావు పూలే విగ్రహానికి ఘనంగా నివాళు లర్పించడం జరిగిందన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి వేడుకలు



తొర్రూరు, నవంబర్ 28 వాయిస్ టుడే : సంఘసంస్కర్తగా, సామాజిక శాస్త్రవేత్తగా సమ సమాజ స్థాపనకై అహర్నిశలు కృషిచేసి కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన దీశాలి రచయిత మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గురువారం పట్టణ కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలయ వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య మాట్లాడుతూ సంఘసంస్కర్త, కుల నిర్మూలన పోరాటయోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, జ్యోతిరావు పూలే వ్యవస్థాపక అధ్యక్షుడు గుండాల నరసయ్య, స్థానికులు ఈశ్వరయ్య అక్కిరెడ్డి వెంకటరెడ్డి మహేందర్ సురేష్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యను ఉపాధ్యాయులు బోధించాలి

### - యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి( వాయిస్ టుడే ప్రతినిధి):- రాష్ట్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టిందని విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యను ఉపాధ్యాయులు బోధించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు.గురువారం భువనగిరి మండలలోని బొల్లెపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు ఇంగ్లీష్ చెప్పి వ్రాయించారు. ఇంగ్లీషులో విద్యార్థులు వెనకబడి ఉండడం గమనించడం జరిగింది. విద్యార్థులు కనీసం ఒక్క సెంటెన్స్ కూడా చదవకపోవడం మరియు సరిగ్గా ఇంగ్లీష్ లో వ్రాయకపోవడం పై ఉపాధ్యాయుల పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక ఇంగ్లీష్ తరగతులు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. హెడ్ మాస్టర్ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, పిల్లలకు అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు పాఠాలు బోధించాలని ఆదేశించారు. విద్యార్థులు చదువే మార్గదర్శకంగా తీసుకోవాలని, విద్యార్థులు చదువుకొని ఉన్నత స్థాయిలో ఉంటేనే తల్లిదండ్రులకు సమాజంలో మంచి పేరు, భవిష్యత్ బాగుంటుందని అన్నారు. విద్యార్థులకు చదువు విషయంలో హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అన్ని పాఠశాలలో విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలని, పిల్లల భవిష్యత్తు మీ చేతిలో ఉందని గుర్తించాలన్నారు. విద్యార్థుల చదువు విషయంలో జాగ్రత్తలు తీసుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ పాండు, ఉపాధ్యాయులు మున్ని పద్మలత సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట మండలం గౌరయిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పన్నీరు వీరేశం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరై హార్ధిక శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం. - భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి)

వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం, 29 నవంబరు 2024

## జర్నలిస్టు ఆదేపు సాగర్ అకాల మరణం బాధకారం..

**నివాళులర్పించిన టీ.ఎస్.జే.యూ యూనియన్ నాయకులు**

**సాగర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**



వరంగల్ ( వాయిస్ టుడే ) నవంబర్ 28: వరంగల్ కాశిబుగ్గకు చెందిన సీనియర్ వీడియో జర్నలిస్ట్ ఆదేపు సాగర్ అకాల మరణం చెందారు. కొద్దిరోజులుగా సాగర్ అనారోగ్య సమస్యతో ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతు చికిత్సకు శరీరం సహకరించకపోవడంతో గురువారం మృతి చెందాడు. సాగర్ కు భార్య, ఒక కుమార్తె ఉన్నారు. ఈ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన తోటి జర్నలిస్టులు సాగర్ కు నివాళులర్పించారు. వరంగల్ మున్సిపల్ కార్యాలయం నుండి కాశీబుగ్గ వరకు బైక్ ర్యాలీగా వెళ్లి సాగర్ మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టిఎస్ జేయు) బాధ్యులు మాట్లాడుతూ సాగర్ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. సాగర్ కుటుంబనికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు అందించి న్యాయం చేయాలని అన్నారు. జర్నలిస్టులు విధి నిర్వహణలో నిత్యం ఎన్నో ఒత్తిళ్ల మధ్య పని చేస్తారని తద్వారా మానసిక, శారీరక సమస్యలతో సతమతమవుతున్నారని అన్నారు. ఫలితంగా అనారోగ్యాల బారినపడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఎలాంటి షరతులు లేకుండా అన్ని ప్రైవేట్ హాస్పిటల్ లలో ఉచిత వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అయన డిమాండ్ చేశారు. సాగర్ కు నివాళులర్పించిన వారిలో టీ.ఎస్.జే.యు స్టేట్ జనరల్ సెక్రటరీ తోకల అనిల్ కుమార్, జిల్లా యూనియన్ బాధ్యులు అవునూరి కుమారస్వామి, కందికొండ గంగరాజు లింగబత్తిని కృష్ణ, నీరుటి శ్రీహరి, బత్తుల సత్యం, వి6 నాగరాజు మరియు వరంగల్ తూర్పు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఉన్నారు.



## అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతి బాపూలే

**కుడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్‌యాదవ్**

హనుమకొండ, వాయిస్ టుడే: అణగారిన వర్గాల అభ్యున్నతి కి పాటుపడిన మహనీయుడు పూలే అని కుడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్‌యాదవ్ కొనియాడారు. గురువారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాయలంలో మహాత్మా జ్యోతి బా పూలే వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కుడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్‌యాదవ్, భారత జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు దాస్యం విజయ్ భాస్కర్ లు జ్యోతి బా పూలే చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి మునుపే బహుజనుల జీవితాల్లో వెలుగులు నింపేది చదువే అని చాటిచెప్పి, చదువులు చెప్పిన వ్యక్తి జ్యోతి బా పూలే అని పేర్కొన్నారు. అమ్మ సావిత్రీ బాయి పూలే సహితం మహిళల చదువుల కోసం అవిశ్రాంతంగా కృషి చేశారని అన్నారు. బీసీలు సంఘటితమై హక్కుల కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని సుందర్ రాజ్ యాదవ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రఘు, డివిజన్ అధ్యక్షులు కోటిలింగం, నాయకులు వీరేందర్, ప్రవీణ్, రాజు, రాకేష్ యాదవ్, ప్రణయ్, శ్రీకాంత్, ఆర్ కే నరేందర్, స్నేహిత్, మహేష్, సాంబయ్య, నాగరాజు, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ ప్రయత్నాలతో కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ

**వరంగల్ ప్రజల కల కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ**

**2025 ఆగస్టు వరకు ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి**

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**



ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి కృషి వల్లే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ సాధ్యమైందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేసారు. గురువారం ఎంపీ ఢీల్లీలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ మంజూరు కోసం సీఎం రేవంత్ రెడ్డి పలుమార్లు ఢిల్లీకి వచ్చి ప్రధానిని కలసి కోరారని పేర్కొన్నారు. దీంతో వరంగల్ ప్రజల ఎన్నో ఏళ్ల కల సహకారం అయిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రెడ్డికి ఎంపీ డా క్టర్ కడియం కావ్య కృతజ్ఞతలు తెలిపారు. 2025 ఆగస్టు వరకు ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తవుతుందని అన్నారు. దీంతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వరంగల్ నగరాన్ని రాష్ట్ర రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నారని వెల్లడించారు. గత ప్రభుత్వం పదేళ్లలో కోచ్ ఫ్యాక్టరీ కోసం చేసింది ఏమీ లేదని విమర్శించారు. కాంగ్రెస్ బిజెపిలు కలిసి పనిచేస్తున్నాయన్న బీఆర్ఎస్ ఆరోపణలు అవాస్తవమని ఎంపీ డాక్టర్ కావ్య తెలిపారు.





# అంబేద్కర్ యువజన సంఘం ఆద్వర్యంలో సన్మానాలు

వరంగల్ ( వాయిస్ టుడే ) నవంబర్ 28: కిలా వరంగల్ మండల్ 43,వడివిజన్ తిమ్మాపురం నికి చెందిన కంచర్ల దేవేందర్ ఇటీవల 2024 నిర్వహించిన డీఎస్సీలో ఫిజికల్ డైరెక్టర్ ఉపాధ్యాయునిగా నియామకం మైన సందర్భంగా స్థానిక అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం నాడు అతన్ని సన్మానించడం జరిగింది. అలాగే లక్ష్మీపురం నుండి స్కూల్ అసిస్టెంట్ గా ప్రభుత్వ ఉద్యోగం పొందిన ఆకులపల్లి మౌనిక ను ఇటీవల కాకతీయ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందిన

మిద్దపాక ఎల్లయ్య ను వీరి ముగ్గురిని అంబేద్కర్ యువజన సంఘం తరుపున అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు అధ్యక్షుడు ఇల్లందుల శ్రీకాంత్ అధ్యక్షతన గ్రామ కమ్యూనిటీ హాల్లో పూలమాల శాలువాతో సంఘ సభ్యుల ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్ మౌనిక లను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన వారి తల్లిదండ్రులు గౌరమ్మ, కన్నయ్య, కళావతి లను

గౌరవంగా సన్మానించారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ అన్వేష్, జాతీయ అవార్డు గ్రహీత ఆకుల పెల్లి మధు, డిఎస్పీ పార్టీ రాష్ట్ర నాయకులు మేకల సుమన్, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మిద్దపాక ఎల్లయ్య, ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇల్లందుల వెంకటస్వామి, ఏకశిలా యూత్ అసోసియేషన్ అండ్ లైబ్రరీ ముఖ్య సలహాదారులు మేకల సూరయ్య, మామునూరు గ్రామ మాజీ సర్పంచ్ ఎర్ర విజయ్ కుమార్, మాజీ ఎంపీటీసీ చింత ప్రకాష్, ఆర్పి చింత పద్మ ,సంఘం మాజీ అధ్యక్షులు జన్న భరత్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కొమ్ము భాస్కర్, కొమ్ము ఆనంద్, దుపెల్లి వంశీ,అరవింద్, సునీల్, కిరణ్, స్థానికులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు



## అంగరంగ వైభవంగా ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలు

**ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా.**

**అలరించిన సాంస్కృతిక సారథి కళాకారుల ఆటాపాట.**

**కుడా చైర్మన్ తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన కలెక్టర్**

వరంగల్ ( వాయిస్ టుడే ) నవంబర్ 28: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా జిల్లా కేంద్రంలోని కాకతీయ మెడికల్ కాలేజి ఎన్ ఆర్ ఐ మిలినియం ఆడిటోరియంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాలను కుడా చైర్మన్ ఇనగల వెంకట్రామిరెడ్డి, డిపిఆర్ఓ ఆయుబ్ అలీ తో కలసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్న దని, ఇందులో భాగంగానే ప్రజల సంక్షేమానికి గ్యారెంటీలను అమలు చేస్తోందని అన్నారు.

**అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు..**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పండగల ప్రాముఖ్యతను చాటుతూ ప్రముఖ రాష్ట్ర జానపద కళాకారుడు అంతడపుల నాగరాజు బృందం ప్రదర్శించిన నృత్యరూపకం ప్రత్యేకంగా నిలిచింది. తెలంగాణ అమరవీరులు, కవులు, కళాకారులు, పల్లెసంస్కృతి, గ్రామదేవతల బోనాలు, పోతురాజుల విన్యాసాలు, గణేశ్ ఉత్సవాలు, బతుకమ్మ వేడుకలు, పీరీలు, దేశభక్తి, సమ్మక్కసారలమ్మ పూజలను ప్రతిబింబిస్తూ తమ అభినయాలతో అలరించారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ కళాకారులు చక్రాల రఘు, బృందం తమ ప్రదర్శనలతో ఆహుతులను ఆకట్టుకొన్నాయి. అంతకుముందు వరంగల్ జిల్లా సాంస్కృతిక సారథి కళకారులు ఆలపించిన పాటలు, నృత్యాలు ప్రజాపాలన విశిష్టత చాటాయి. వివిధ ప్రదర్శనలతో ఆడిటోరియం ప్రాంగణమంతా సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో ఎన్ పిడిసిఎల్ ఎస్ ఈ మధుసూదన్, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, జిల్లా ఎస్సి అధికారి భాగ్యలక్ష్మి, తహసీల్దార్ ఇక్బాల్, పలువురు కళాకారులు, కళాభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## కుటుంబ సర్వే వివరాల నమోదులో తప్పులు లేకుండా సరిచూసుకోవాలి

**డేటా ఎంట్రీ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాల నమోదులో భాగంగా ఎన్యూమరేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు నమోదు చేసిన అన్ని వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా సమగ్రంగా ఉన్నాయా లేదా అని సరిచూసుకున్న తర్వాతనే ఫైనల్ సబ్మిట్ చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా గూడెప్పాడు క్రాస్ వద్ద ఉన్న విట్స్ కళాశాలలో సర్వే వివరాల నమోదు చేసేందుకు ఏర్పాటు చేసిన డేటా ఎంట్రీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కేంద్రంలో దామెర, శాయంపేట, ఆత్మకూరు మండలాలకు సంబంధించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను ఎన్యూమరేటర్ల సహకారంతో డేటా ఎంట్రీ ఆపరేటర్లు నమోదు చేస్తుండగా కలెక్టర్ పరిశీలించారు. సర్వే వివరాలను నమోదు చేస్తుండగా వాటి వివరాలను అధికారులను, ఎన్యూమరేటర్లను, డేటా ఎంట్రీ ఆపరేటర్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ సూపర్వైజర్ లు ప్రతిరోజు ఆయా మండలాలకు సంబంధించిన సర్వే పత్రాలను డేటా ఎంట్రీ సెంటర్ కు తీసుకువచ్చి నమోదు చేసిన అనంతరం తిరిగి ఆయా మండలాలకు చెందిన మండల పరిషత్ కార్యాలయాల్లో పకడ్బందీగా భద్రపరచాలన్నారు. ఎలాంటి తప్పులు దొర్లకుండా సర్వే వివరాలను నమోదు చేయాలన్నారు. అదేవిధంగా పరకాల మున్సిపాలిటీకి సంబంధించి సర్వే వివరాలను పరకాల పట్టణంలో నమోదు చేస్తున్న కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి వివరాలను అధికారులు అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డాక్టర్ కె.నారాయణ, ఆత్మకూరు మండల ప్రత్యేక అధికారి రాజేందర్, పరకాల మున్సిపల్ అధికారి సుష్మ, తహశీల్దార్లు జగన్మోహన్ రెడ్డి, భాస్కర్, ఎంపీడీవోలు శ్రీనివాస్ రెడ్డి, ఫణి చంద్ర, ఎంపీవోలు, ఎంపీఎస్వోలు, ఎన్యుమరైటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏవివిలో అత్యంత వైభవంగా నిర్వహింపబడిన వ్యవస్థాపక జన్మ దినోత్సవ వేడుకలు

వరంగల్ ( వాయిస్ టుడే ) నవంబర్ 28: ఏవివి విద్యా సంస్థలో నిర్వహింపబడిన విద్యా సంస్థల వ్యవస్థాపక జన్మ దినోత్సవ వేడుకల ను గురువారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏవివి పూర్వ విద్యార్థి, పదవీ విరమణ పొందిన ఐఏఎస్ అధికారి డి. చక్రపాణి విద్యా సంస్థల ప్రాంగణానికి ఉదయమే విచ్చేసి విద్యా సంస్థల (ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, డిగ్రీ మరియు పి.జి. కళాశాలల) అధ్యాపక, అధ్యాపకేతర బృందంతో ఒకసారి, ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఒకసారి మరియు జూనియర్ కళాశాల విద్యార్థులతో ఒకసారి పరస్పర అవగాహన చర్చా కార్యక్రమాన్ని నిర్వహించి వారి సుదీర్ఘ అనుభవాసారాన్ని రంగరించి అందరికీ అర్థమయ్యేలా వారి వారి స్థాయిలలో వారి యొక్క ఉజ్వల భవిష్యత్తు నిర్మాణానికి ఉపయోగపడే అద్భుతమైన సలహాలు, సూచనలను అందచేసారు. అనంతరం ఆచార్య చందా కాంతయ్య కుటుంబ సభ్యులు విద్యా సంస్థల సిబ్బందికి, విద్యార్థులకు భోజన సదుపాయాన్ని కల్పించారు.

తదనంతరం నిర్వహింపబడిన వ్యవస్థాపక జన్మ దినోత్సవ వేడుకల కార్యక్రమం కుమారి అనన్య అతిథులను వేదికపైకి ఆహ్వానించిన తదుపరి అతిథులచే జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమవగా ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఏవివి సంఘ అధ్యక్షులు డా. నరసింహారావు మాట్లాడుతూ చందా కాంతయ్య గారి అడుగు జాడలలో నడవాలని విద్యార్థులను కోరారు.

విద్యా సంస్థల కార్యదర్శి మరియు కరస్పాండెంట్ డా. చందా విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ఈ విద్యా సంస్థను స్థాపించారని సంస్థ అభివృద్ధికి ఎల్లవేళలా కృషిచేస్తున్నామని పేద విద్యార్థుల మనుగడకు ఎప్పుడూ ముందుంటామన్నారు.

ఏవివి డిగ్రీ మరియు పి.జి. కళాశాల ప్రిన్సిపాల్



వి.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఏవివి విద్యా సంస్థలో చదవడం విద్యార్థుల అదృష్టమని చక్కని జ్ఞానాన్ని అలవరచుకొని ఎందరో విద్యార్థులు తరిస్తున్నారన్నారు.

ఏవివి ఉన్నత పాఠశాల మరియు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డా. భుజేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యాపరంగా మానసికంగా వైజ్ఞానికంగా విద్యార్థులు ఎదగాలని అందుకు ఈ నీడ ఎప్పుడూ తోడుంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏవివి పూర్వ విద్యార్థి, పదవీ విరమణ పొందిన ఐఏఎస్ అధికారి డి. చక్రపాణి ని భౌతిక శాస్త్ర అధ్యాపకులు ఎస్. సంజీవ సభకు పరిచయం చేసిన తర్వాత వారు మాట్లాడుతూ ఏవివి పూర్వ విద్యార్థిగా బాల్యంలో ఇక్కడ నేర్చుకున్న జ్ఞానంతో అంచెలంచెలుగా ఎదిగి ఇంటర్మీడియేట్ బోర్డు కమీషనర్ గా ఉన్నత పదవులను పొందిన అదృష్టం ఈ ఏవివి ప్రసాదించిందని మీరు కూడా ఈ నీడలో కాలానుగుణమైన ఉన్నత విద్యలు చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలలో నిలవాలని విద్యార్థులకు ఉద్బోధించారు.

తదుపరి జూనియర్ కళాశాల, డిగ్రీ మరియు పి.జి. కళాశాలలో గత సంవత్సరం పరీక్షలలో విషయాల వారీగా, గ్రూపుల వారీగా ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులందరికీ అతిథులచే సువర్ణ పతకాల (గోల్డ్ మెడల్స్) ప్రదానం జరిగింది. చివరకు విద్యార్థులచే నిర్వహింపబడిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను అమితంగా అలరించినవి. డా.ఎస్. అనిత వందన సమర్పణ తో కార్యక్రమాలు పూర్తయినవి. కార్యక్రమంలో ఏవివి సంఘ యాజమాన్య శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్, సభ్యులు చకిలం మదన్ మోహన్ రావు, ప్రొఫెసర్ ఎస్.ఎస్.వి.ఎన్.శర్మ, జి. మురళీ మోహన్, ఆచార్య చందా కుటుంబ సభ్యులు, ఏవివి ఉన్నత పాఠశాల అకాడమిక్ కోఆర్డినేటర్ వాసుదేవులు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కే శ్రీనివాస్, పురప్రముఖులు, పాత్రికేయులు, విద్యా సంస్థల సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# చేతి వృత్తుల వారికి వరం లాంటిది పీఎంవిశ్వకర్మ యోజన



కరీంనగర్ నవంబర్ 28(వాయిస్ టుడే)దేశంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని చేతి, కుల వారికి, కళాకారులకు విశ్వకర్మ యోజన పథకం గొప్పవరం లాంటిదని డాటా ప్రో శిక్షణ కేంద్ర నిర్వాహకులు అన్నారు. కరీంనగర్ పట్టణ ఏడో డివిజన్ బిజెపి నేత తోట సాగర్ ఆధ్వర్యంలో గురువారం రోజున విశ్వకర్మ యోజన అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న డాటా ప్రో మేనేజర్ మాట్లాడుతూ సాంప్రదాయ వృత్తులు చేసే, చేతివృత్తుల్లో పనిచేసే వెనుకబడిన వర్గాల కోసం కేంద్ర ప్రభుత్వం పి.ఎం విశ్వకర్మ యోజన పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. ఈ పథకంతో అనేక ఉన్నాయన్నారు. గురు శిష్య వారసత్వ పరంపరను ప్రోత్సహించి సాంప్రదాయ పనిముట్లను, చేతులను ఉపయోగించి పనిచేసే కళాకారుల కుటుంబ ఆధారిత వృత్తులను బలోపేతం చేయడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. చేతి పనులవారు, కళాకారులు చేసే ఉత్పత్తుల నాణ్యతను పెంచడం వారిని దేశీయ గ్లోబల్ మార్కెట్ తో అనుసానిందించడం ఈ పథకం యొక్క మరొక ఉద్దేశమన్నారు. ముఖ్యంగా ఇందులో తొలత 18 సాంప్రదాయ వృత్తుల కు ఈ స్కీం ప్రయోజనాలు అందుతున్నాయని, అందులో వడ్రంగి, స్వర్ణకారులు, కుమ్మరి, కమ్మరి, శిల్పులు, రాతి పనిచేసేవారు, చెప్పులు తయారు చేసేవారు, తాపీ మేస్త్రీలు, బుట్టలు, చాపలు, చీపిర్లు, కాళ్లు అల్లేవారు, సాంప్రదాయకంగా బొమ్మలు తయారు చేసేవారు, క్షురకులు, పూలదండలు తయారు చేసేవారు, లాండ్రీ, టైలర్, చేపల వలలు తయారు చేసేవారు, సుత్తి పనిముట్లు తయారు చేసేవారు, తాళాలు తయారు చేసేవారు ఉన్నారని తెలిపారు. ఈ వృత్తుల వారికి బేసిక్ అడ్వాన్స్ స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని, ట్రైన్లకు రోజువారిరూ .500ఆర్థిక సాయం అందుతుందని, పారిశ్రామిక పనిముట్ల కోసం అవసరమైన వారికి రూ 15000ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. అలాగే పిఎం విశ్వకర్మ సర్టిఫికెట్ తో పాటు గుర్తింపు కార్డును అందిస్తారని తొలివిడత రూపాయలు లక్ష వరకు, రెండో విడత రెండు లక్షల రుణం అందిస్తారని, దీనికి కేవలం 5% వడ్డీ వసూలు చేస్తారని వివరించారు. ఇంతటి గొప్ప పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. అనంతరం ఈ శ్రమ్, ఆయుష్మాన్ భారత్ పథకాలపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు.



## మహబూబ్ నగర్ లో జరిగే రైతు పండగ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

### మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి నవంబర్ 28: కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన తెలంగాణ రాష్టం లో అధికారంలోకి వచ్చి ఏడాది కాలం లో ప్రభుత్వం చేసిన 2 లక్షల రుణమాఫీ చేసిన సందర్భంగా మహబూబ్ నగర్ లో జరిగే రైతు పండుగ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బోయినపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ కోరారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పండుగ ను మన పండుగ తెలంగాణ రాష్ట్ర పండగ గా బోయినపల్లి మండలం లో ప్రతి గ్రామంలో రైతులు ఘనంగా నిర్వహించాలి అని అన్నారు.అలాగే సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం ప్రజా పాలన లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయల వరకు ఉచితంగా వైద్యం కల్పించడం జరుగుతుందనీ అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మహాలక్ష్మి పథకం 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్ ఇవ్వడం, నిరుద్యోగులకు 55 వేల ఉద్యోగంలు ఇవ్వడం, గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే ఇవ్వడం జరిగిందనీ ఈ నెల 30 న మహబూబ్ నగర్ లో జరిగే రైతుల పండుగ భారీ బహిరంగ సభకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఎండీ బాబు, మెరుపుల మహేష్, గంగిపెల్లి లచ్చయ్య పాల్గొన్నారు.



## యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి: బి ఎన్ రావు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి నవంబర్ 28: యువత గ్రంథాలయలను సద్వినియోగం చేసుకోవాలని బి.ఎన్.రావు కోరారు. బోయినపల్లి శాఖ గ్రంథాలయంలో బి ఎన్ రావు ఫౌండేషన్ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన స్టడీ మెటీరియల్ పుస్తకాలను గ్రంథపాలకునికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన బి.ఎన్.రావు ఫౌండేషన్ అధ్యక్షులు బి.ఎన్ రావు మాట్లాడుతూ బోయినపల్లి మండల కేంద్రాన్ని దత్తత తీసుకొని దశలవారీగా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తానని తెలియజేశారు. గత కరోనా టైం నుంచి ఇప్పటివరకు ఎన్నో మెడికల్ క్యాంపులు నిర్వహించి కీళ్లవాతంతో నడవలేక బాధపడుతున్న నిరుపేదలైన ఎంతోమంది పేదవారికి మా ఫౌండేషన్ ద్వారా ఉచితంగా వైద్య సేవలను అందిస్తున్నట్లు తెలియజేశారు అలాగే అదిలాబాద్ కరీంనగర్ జగిత్యాల్ సిరిసిల్ల జిల్లాలోని అన్ని పబ్లిక్ గ్రంథాలయాలకు పోటీ పరీక్షల పుస్తకాలను డొనేట్ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బియన్ రావుతో పాటు ఫౌండేషన్ సభ్యులు B. గంగ, బోయినపల్లి మండల కేంద్రానికి చెందిన గుంటి శంకర్, కన్నం రాజు, మాడిశెట్టి శ్రీనివాస్ నరేందర్ , పెగ్గర్ల మహేందర్ ,లింగంపల్లి బాబు, కమటం కృష్ణవంశీ, ధరణి, కృష్ణవేణి, పాఠకులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఎస్సైని అభినందించిన పోలీస్ కమిషనర్ అభిషేక్ మోహంతి



కరీంనగర్ నవంబర్ 28(వాయిస్ టుడే)కరీంనగర్ గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన హీనా పర్విన్ 30 గడిచిన బుధవారంనాడు తన తల్లితో కలిసి కరీంనగర్ నుండి ఆటో రిక్షా ఎక్కి లక్ష్మీదేవిపల్లికి బయల్దేరారు. ఇంటి దగ్గర దిగిపోయారు. బాధితురాలైన పర్విన్ కాసేపటికే తన హ్యాండ్ బ్యాగు తప్పిపోయిందని గుర్తించి హుటాహుటిన గంగాధర పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా వెంటనే స్పదించిన ఎస్సై నరేందర్ రెడ్డి సిబ్బందిని అప్రమత్తం చేసారు.గాలింపు ప్రారంభించారు, అదేవిధంగా సైబర్ ఫోరెన్సిక్ నిపుణులు మరియు సిబ్బంది సహాయంతో గంటల వ్యవధిలో బాధితురాలు ప్రయాణించిన ఆటో ను గుర్తించిన పోలీసులు ఆమె బ్యాగును, అందులో 10 తులాల బంగారాన్ని గుర్తించిన పోలీసులు బాధితురాలికి బుధవారంనాడు అందించారు.10 తులాల బంగారు ఆభరణాలు కలిగిన బ్యాగు అందులో మొబైల్ ఫోన్ ను గుర్తించి బాధితురాలికి అందించుటలో కృషి చేసినందుకు ఎస్సై నరేందర్ రెడ్డి , హెడ్ కానిస్టేబుల్ రాజయ్య , కృష్ణా రెడ్డి , కానిస్టేబుల్ మాణిక్యరెడ్డి మరియు ప్రదీప్ లను గురువారం నాడు కమిషనరేట్ కార్యాలయం నందు పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి , రివార్డ్ లతో పాటు ప్రశంసాపత్రాలు అందజేసి వారిని ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చట్టాలపై అవగాహన సదస్సు

కరీంనగర్ నవంబర్ 28(వాయిస్ టుడే)జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కే వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులకు న్యాయ సేవాధికార సంస్థ, సైబర్ నేరాలు, ర్యాగింగ్ నిరోధక చట్టం, వివిధ మెడికల్ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు లింగ నిర్ధారణ చేస్తే కఠినమైన చట్టాలు ఉన్నాయని, అలాగే మెడికల్ లిగ్గిజెన్సీ వలన వినియోగదారుల చట్టం ద్వారా బాధితులు కేసు నమోదు చేసుకోవచ్చని అందువల్ల చట్టాల పైన అవగాహన పెంచుకొని ఎలాంటి చట్టపరమైన సమస్య రాకుండా చూసుకోవాలని. అవగాహన లేక ఎలాంటి చట్టపరమైన సమస్యలో చిక్కుకోవద్దని విద్యార్థులకు సూచించారు ఈ సందర్భంగా ఎలాంటి న్యాయపరమైన లేదా న్యాయ సేవ అవసరమైన సంప్రదించవలసింది విద్యార్థులకు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి పాటు లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, కొత్తపల్లి ఎస్ఐ సాంబమూర్తి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ పాల్వాయి సునీత మరియు బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.





## గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా అజీజ్ ఖాన్ ప్రమాణస్వీకారం

### గ్రంథాలయాలకు పూర్వవైభవం తీసుకు రావాలి: ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: జిల్లాల్లో ఉన్న గ్రంథాలయాలకు పూర్వవైభవం తీసుకు రావాలని వరంగల్ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్ గా ఎన్నికైన అజిజ్ ఖాన్ ప్రమాణస్వీకారం గురువారం రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజుద్దీన్ అధ్యక్షతన హనుమకొండ జిల్లా గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన సభలో జరిగింది. మొదటగా గ్రంథాలయంలో సరస్వతి చిత్ర పటానికి పూలమాల వేసి నమస్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ప్రపంచంలో మేదో శక్తిని పెంపొందించాలంటే, మేధావులను తయారు చేయాలన్న గ్రంథాలయలు వారధిగా ఉంటాయి. ప్రస్తుత సమాజంలో ఇంటర్నెట్ కాలంలో గ్రంథాలయాలకు ఆదరణ కరువైంది అని అన్నారు. గతంలో నేను చైర్మన్ ఉన్నప్పుడు గ్రంథాలయాల్లో ఇంటర్నట్ (వైఫై ) సేవాలను ప్రారంభించడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి సమయానుకూలంగా సముచిత స్థానం కల్పించే బాధ్యత నాది అని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు. అనంతరం హనుమకొండ జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన మొహమ్మద్ అజీజ్ ఖాన్ కు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, రాష్ట్ర గ్రంథాలయం సంస్థ చైర్మన్ రియాజ్ లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్దన్నపేట శాసనసభ్యులు నాగరాజు, ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, రాష్ట్ర నాయకులు దొమ్మటి సాంబయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లంపల్లి మండలం ప్రకటిస్తూ జీవో విడుదల

**ముఖ్యమంత్రికి మంత్రి సీతక్క ప్రత్యేక ధన్యవాదాలు**

**మల్లం పల్లి మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన సీతక్క**

**ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చిన సీఎం రేవంత్, మంత్రి సీతక్క**



ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: ఎన్నికల సమయంలో టిపిసిసి అధ్యక్షుడి హోదాలో పాదయాత్ర సందర్భంగా రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ములుగు మండలం మల్లంపల్లి ప్రజల ఆకాంక్షను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది లోపే మల్లంపల్లి రెవెన్యూ మండలం గా సంపూర్ణమైన జీవో విడుదల చేయడం పట్ల మల్లంపల్లి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఎన్నికల ముందు ఓట్ల కోసం మండలం చేస్తా అని ఓట్ల అయిపోయినక మర్చిపోయిన పరిస్థితులు ఉన్నాయి కానీ కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదు అని నిరూపించడానికి ఇదే నిదర్శనం అని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఈ జీవో ప్రకారం ములుగు నియోజక వర్గం లోని గ్రామాలతో నూతన రెవెన్యూ మండలం గా ఏర్పాటు చేయబోతున్నాం అని మంత్రి సీతక్క తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, సహకరించిన జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లకు మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నూతన మల్లంపల్లి మండల ప్రజలకు సీతక్క శుభాకాంక్షలు తెలిపారు.

## బి వి పి ఆధ్వర్యంలో అనీ మియా ముక్త్ భారత్



హన్మకొండ ( వాయిస్ టుడే ) నవంబర్ 28: భారత వికాస్ పరిషత్ ఓరుగల్లు ( హన్మకొండ) శాఖ ఆధ్వర్యంలో దామెర మండలం ఓగ్లాపూర్‌లోని కేర్ ఫార్మసీ కళాశాలలో అనీమియా ముక్త్ భారత్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా బి వి పి రివిజనల్ సెక్రెటరీ (సౌత్ )వి వి నాగేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ భారత్ వికాస్ పరిషత్ నిర్వహించే సేవా కార్యక్రమాలలో అనీమీయ ముఖ్యమైనదని అన్నారు. భారత వికాస్ పరిషత్ జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఆయన వివరించారు. తెలంగాణ ప్రాంత బివిపి ఆధ్వర్యంలో 13,843 మందికి అనీమియ పరీక్షలు ప్రస్తుత సంవత్సరంలో నిర్వహించినట్లు ఆయన తెలిపారు. బీవీపీ వర్గాల శాఖ అధ్యక్షుడు డాక్టర్ సుధీర్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కేర్ ఫార్మసీ డైరెక్టర్ సిహెచ్ జైపాల్ రెడ్డి గౌరవ అతిథి హాజరై విద్యార్థులు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి వివరించారు.కార్యక్రమంలో176 మంది విద్యార్థినిలకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి వారిలో 50 మందికి ఐరన్ విత్ ఫోరిక్ ఆసిడ్, కాల్షియం, విటమిన్ డి 3 మందులను వారికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యదర్శి కే సత్యనారాయణ, ఎం దామోదర్, పి వివేకనంద్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధాన మంత్రి ఫొటోను కూడా పెట్టాల్సిందే

### తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి



కరీంనగర్ నవంబర్ 28(వాయిస్ టుడే)రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఫొటోను ఎలాగైతే పెట్టారో అలాగే భారత ప్రధాని నరేంద్ర మోదీ ఫొటోను కూడా అన్నీ ప్రభుత్వ కార్యాలయాల్లో పెట్టేలా ఆదేశాలు జారీ చేయాలని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి డిమాండ్ చేసారు.ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటాలను తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ విజయ్ కుమార్, మండల పరిషత్ కార్యాలయం లో పర్యవేక్షకులు శ్రీనివాస్ లకు గురువారం అందించారు. ముఖ్య మంత్రి ఫొటో లను పెట్టినట్లుగానే ప్రధాని ఫొటోలను పెట్టాలని పేర్కొన్నారు.చట్టాలను గౌవించడం తో పాటుగా రాష్ట్ర, దేశ ముఖ్యమైన నాయకులను గౌరవించుకోవడం ప్రజల యొక్క భాధ్యతగా పేర్కొన్నారు.దజిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి,బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,కానుగంటి మధుకర్ రెడ్డి,సుద్దాల సతీష్,పున్నం అంజయ్య, బండి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే 134 వర్ధంతి



భీమదేవరపల్లి వాయిస్ టుడే నవంబర్ 28: మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి ముల్కనూర్ ప్రజా గ్రంథాలయం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతిని నిర్వహించడం మహాత్మ జ్యోతిరావు పూలే పేద కుటుంబంలో పుట్టి భారతదేశంలోని మొట్టమొదటిసారిగా మహాత్మా అనే బిరుదును పొందడం జరిగింది వారు తరతరాలుగా సమాజంలోని అసమానతలను పారదోలడానికి జీవితాంతం పోరాడిన మహనీయుడు సమాజంలోని విద్య ద్వారానే నీతి నిజాయితీ మానవీయ విలువలు సంపద సమాజాల అభివృద్ధి జరుగుతాయని దాని కొరకు కృషి చేసిన మహనీయుడు ముఖ్యంగా తన భార్య ద్వారా భారత దేశంలోని మొట్టమొదటిసారిగా మహిళలకు పాఠశాలలు ఏర్పాటు చేశారు సతీసహగమన బాల్య వివాహాలు అంటరానితనం మొదలకు వాటిని పారదోరడానికి అనేక సంస్థలను సంఘాలను బలోపేతం చేసి అనేక రకాల కవితలను గ్రంథాలను గులాంగిరి మొదలగు వాటి ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేయడం జరిగింది వారికి భీమదేవరపల్లి మండలంలోని అన్ని పార్టీల నాయకులు ఘనంగా నివాళు లర్పించారు ఇట్టి కార్యక్రమాన్ని డాక్టర్ ఎదలాపురం తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఇందులో పాల్గొన్న ప్రముఖులు చిట్టి ఎమ్మెల్యే మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉష కోయిల ప్రకాష్ ఆదరి రవి గజ్జల రమేష్ శేఖర్ గుప్తా జాలి ప్రమోద్ రెడ్డి అప్పని బిక్షపతి చెప్పాల ప్రకాష్ జక్కుల అనిల్ మొదలగువారు పాల్గొన్నారు.



## కేజీబీవీ,యుఆర్ఎస్, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ మంజూరు చేయాలి

### - టీఎస్ యుటిఎఫ్ డిమాండ్

ముదిగొండ మండలం నవంబర్ 28 వాయిస్ టుడే : కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవి) సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులు,ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ సిబ్బంది, వర్కర్లు అందరికీ పోస్టుకు తగ్గ మినిమం వేతనం మంజూరు చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి.సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మినిమం టైం స్కేల్ సాధన కోసం గురువారం న్యూ లక్ష్మీపురం కేజీబీవీ ఎదుట భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శనలో మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు వి.రాంబాబు,షేక్.జహీర్, మండల ఉపాధ్యక్షులు బి.కిషన్, మండల కమిటీ సభ్యులు రవికిరణ్, నిరసన ప్రదర్శనలకు హాజరై మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కేజీబీవీ లలో కేర్ టేకర్లను నియమించాలని, పిల్లల డైట్ చార్జీలు పెంచి, నాణ్యమైన భోజనం అందించాలని, వర్కర్ నుండి స్పెషలాఫీసర్ వరకు చాలీచాలని వేతనాలతో ఇబ్బంది పడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కాకపోతే జనవరి 7న జిల్లా కేంద్రంలో నిరాహార దీక్ష ,ఫిబ్రవరిన చలో అసెంబ్లీ నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా కేజీబీవీ ల బాధ్యులు కవిత, స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిర, కేజీబీవి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దివంగత పోటు ప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ వద్దిరాజు

ఖమ్మం బ్యూరో, నవంబర్ 28 (వాయిస్ టుడే): సీపీఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి,దివంగత నేత పోటు ప్రసాద్ కుటుంబ సభ్యులను రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఎమ్మెల్సీ తాతా మధుతో కలిసి పరామర్శించారు.ఖమ్మంలో బుధవారం ఉదయం ప్రసాద్ వాకింగ్ చేస్తుండగా గుండెపోటుకు గురై అకాల మృతి చెందిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గురువారం ఎమ్మెల్సీ మధు,బీఆర్ఎస్ నాయకులు శీలంశెట్టి వీరభద్రం,బొమ్మెర రాంమూర్తి,బెల్లం వేణు, అప్పారావు,డోకుపర్తి సుబ్బారావు తదితర నాయకులతో కలిసి ప్రసాద్ నివాసానికి వెళ్లి ఆయన తల్లి సక్కుబాయి,భార్య నిర్మల, కుటుంబ సభ్యులను పరామర్శించారు.ప్రసాద్ అకాల మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు,తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ప్రసాద్ భౌతికకాయాన్ని మమత ఆస్పత్రిలో ఉంచగా, అమెరికా నుంచి ఆయన కుమారుడు సాత్విక్ ఖమ్మం చేరుకున్నాక శుక్రవారం ప్రసాద్ అంత్యక్రియలు జరుగుతాయి.



## దీక్షా దివస్ను జయప్రదం చేయండి

### ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్సీ తాతా మధు పిలుపు

ఖమ్మం బ్యూరో, నవంబర్ 28 (వాయిస్ టుడే): మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు గాంధీజీ చూపిన అహింసా మార్గంలో మహోద్యమాన్ని నడిపి ప్రజల చిరకాల వాంఛ అయిన తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేశారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కొనియాడారు.ఎంపీ రవిచంద్ర ఖమ్మం తెలంగాణ భవన్ లో గురువారం ఎమ్మెల్సీ తాతా మధుతో కలిసి విలేకరులతో మాట్లాడారు.కేసీఆర్ చచ్చుడో-తెలంగాణ తెచ్చుడో, తెలంగాణ జైత్రయాత్రనా లేదా కేసీఆర్ శవయాత్ర జరుగుడో అని ప్రకటించి ఢిల్లీ వెళ్లి 70ఏండ్ల ప్రజల కలను నిజం చేస్తూ రాష్ట్రాన్ని సాధించి పెట్టారని ఎంపీ వద్దిరాజు వివరించారు.తాను సాధించిన తెలంగాణకు పదేళ్ల పాటు సారథ్యం వహించిన కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేశారని ఎంపీ రవిచంద్ర వివరించారు.ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందన్నారు.అన్ని వర్గాల ప్రజలు తిరిగి బీఆర్ఎస్, కేసీఆర్ వైపు చూస్తారని,వచ్చే ఎన్నికల్లో విజయం తథ్యమన్నారు.తొలి,మలి దశ ఉద్యమాలలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన భూమిక పోషించిందని, శుక్రవారం అన్ని జిల్లా కేంద్రాలలో జరిగే దీక్షా దివస్ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాల్సిందిగా ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# మహాత్మా జ్యోతిబాపూలే ఆశయాలను కొనసాగిద్దాం

### ఒకపూట తిన్నా తినకున్నా తమ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలి

### తెలివితేటలు ఏ ఒక్కరి సొంతం కాదు: మంత్రి పొన్నం ప్రభాకర్



చిగురుమామిడి (వాయిస్ టుడే): చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి వేడుకలను రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేళా సత్పతి, సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి పాల్గొని సుందరగిరిలో ఏర్పాటు చేసిన పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 1827వ సంవత్సరం ఏప్రిల్ 11న మహారాష్ట్రలో జన్మించిన మహాత్మా జ్యోతిబా పూలే, అంటరాని తనం, కుల వ్యవస్థ నిర్మూలన, మహిళోద్ధరణకు ఎంతగానో కృషి చేశారన్నారు. దిగువ కులాల ప్రజలకు సత్యశోధక్? సమాజ్?ను ఏర్పాటు చేశారని, ఈయన భార్య సావిత్ర బాయి పూలే కూడా మహిళా విద్యకు పెద్దపీట వేశారన్నారు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాలను సైతం ఏర్పాటు చేసిన భారతీయులుగా వీరు గుర్తింపు సాధించారన్నారు.

ఇలాంటి మహనీయుల పోరాటాల వల్లనే కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి లాంటి ఎంతో మంది మహిళా అధికారినిలు తమ తెలివితేటలతో ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి ఇవాళ ఒక మంచి స్థానంలో నిలిచారని పేర్కొన్నారు. తెలివితేటలు అనేవి ఏ ఒక్కరి సొత్తు కాదని సూచించారు.

అదేవిధంగా మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను కొనసాగించే దిశలో తల్లిదండ్రులు తాము ఒక పూట తిన్నా తినకున్నా తమ తమ పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పించి దేశం గర్వించే విధంగా మంచి ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని సూచించారు. అనంతరం కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్థానిక ప్రసిద్ధ దేవాలయంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.



## వ్యాస రూప పోటీలో బహుమతులు అందజేసిన ఎం.ఈ.ఓ రమణయ్య

### సత్తా చాటిన సాయి మెరిట్ స్కూల్ విద్యార్థిని కె.దివ్య

ముదిగొండ మండలం నవంబర్ 28 వాయిస్ టుడే : ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా పరిషత్ ముదిగొండ పాఠశాల నందు మండల స్థాయి వ్యాస రూప పోటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రమణయ్య, జిల్లా పరిషత్ ముదిగొండ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతి, కమలాపురం సాయి మెరిట్ స్కూల్ డైరెక్టర్ కందుల శంకరయ్య, కాంప్లెక్స్ సి.ఆర్.పి వీరయ్య ,వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.. ఈ పోటీలో ప్రథమ బహుమతి సాయి మెరిట్ విద్యార్థిని కె .దివ్య( 9వ తరగతి), రెండవ బహుమతి జిల్లా పరిషత్ ముదిగొండ పాఠశాల విద్యార్థి కొత్తపల్లి తేజశ్రీ (పదవ తరగతి) గెలుపొందారు.

## రక్త దానం ప్రాణ దానంతో సమానం

### అయ్యప్ప మాలలో ఉండి రక్తదానం



ముదిగొండ మండలం నవంబర్ 28 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందిన సురభి గోపి గౌడ్ (స్వామి) అయ్యప్ప మాలలో ఉన్నారు. తన స్నేహితుల ద్వారా ఒక మహిళకి గర్భ సంచి సర్జరీ చేస్తున్నారని "ఓ" పాజిటివ్ బ్లడ్ అత్యవసరంగా కావాలని అడగగా వెంటనే స్పందించి తన ముఖ్యమైన పనులను సైతం వదులుకొని అయ్యప్ప మాలలో ఉండి కఠిన దీక్ష చేస్తూ సకాలంలో ఆసుపత్రికి వెళ్లి ప్రాణం కన్నా ముఖ్యమైనది ఏది లేదు అనుకొని రక్త దానం చేసి మానవత్వం చాటుకున్నాడు..ఈ సందర్భంగా పేషెంట్ బంధువులు,గ్రామస్తులు స్వామిని అభినందించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన జే ఐ హెచ్ నాయకులు



ఖమ్మం బ్యూరో, నవంబర్ 28 (వాయిస్ టుడే) జమాతే ఇస్లామీ హింద్ ( జేఐహెచ్ ) నాయకులు గురువారం స్థానిక జలగం నగర్ లోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను ( బాలురు ) సందర్శించారు. జే ఐ హెచ్ జిల్లా అధ్యక్షుడు జైనుల్ పాషా , ఉపాధ్యక్షుడు అబ్దుల్ సమీ , ఖిలా అధ్యక్షుడు అబ్దుల్ మలిక్ లు పాఠశాలను సందర్శించి , పరిసరాలను పరిశీలించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ ను కలుసుకొని విద్యార్థులకు అందజేస్తున్న భోజనం మంచినీరు విద్యార్థుల చదువుల గురించి అడిగి తెలుసుకున్నారు. వారి చదువులు ఎలా కొనసాగుతున్నాయి అనే అంశాన్ని ప్రస్తావిస్తూ మైనార్టీ విద్యార్థుల అభ్యున్నతికి తమ వంతు సహకారం అందజేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులను కూడా కలుసుకొని ఈ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏదైనా అవసరమైతే తమను సంప్రదించాలని సూచించారు.

## ఎస్.ఆర్ & బి.జి.ఎన్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి ఖమ్మం మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచార పోస్టర్ ఆవిష్కరణ

ఖమ్మం, నవంబర్ 28 (వాయిస్ టుడే): ప్రస్తుత తరుణంలో మాదకద్రవ్యాల కు విద్యార్థులు , యువత దూరంగా ఉండాలని ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా అన్నారు.గురువారం నాడు ఎన్.సి.సి-ఎన్.ఎస్.ఎస్ విభాగాల ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వినియోగ వ్యతిరేక ప్రచార పోస్టర్ ను ఆవిష్కరించారు.దేశ సంపదకు మానవ వనరులైన యువత బాధ్యత తో ఉండాలనికోరారు.కార్యక్రమంలో,వైస్ ప్రిన్సిపాల్స్ ఏ.ఎల్.ఎన్ శాస్త్రి,డా.బానోత్ రెడ్డి,ఐ.క్యూ,ఏ.సి కోఆర్డినేటర్ డా.సునంద,ఎన్.సీ.సి ఆఫీసర్ డా.ఓంకార్,ఎన్.ఎస్.ఎస్ పీ.ఓలు డా.సుజిత్ రెడ్డి,డా.పిచ్చయ్య, అధ్యాపకులు డా.ధనమూర్తి,డా.కరీం తదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజనం బాగాలేదని భోజన ప్లేట్స్‌తో ధర్నా



ఖమ్మం బ్యూరో, నవంబర్ 28 (వాయిస్ టుడే ): ఖమ్మం నగరం లొని యన్. ఎస్పీ పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో నీళ్లతోచారు కూడిన సొరకాయ కూర ఉడకని కూరగాయలతో వడ్డించారని పిల్లలు తినేందుకు ఇష్టపడకపోవడంతో పాటు మాకు ఇ అన్నం వద్దు అంటూ ప్రోగ్రెస్సివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనిటీపి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ బృందంమరియు విద్యార్థులు యన్. ఎస్పీ పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో నీళ్లతోచారు కూడిన సొరకాయ పిల్లలకు పెట్టాడాన్ని నిరసిస్తూ పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భోజనం అన్నం ప్లేట్స్ తో పెద్ద ఎత్తున్న 2గంటల పాటు ధర్నా చేయడం జరిగిందిని స్పందించి న జిల్లా విద్యాశాఖ అధికారి సోమా శేఖర్ శర్మ స్కూల్ దగ్గర కి వచ్చి పిల్లలకు మరల భోజనం పెట్టించి ఖమ్మం జిల్లా లో ఉన్న ఏజాన్సీ ల పై చర్యలు తీసుకుంటాం అని హామీ ఇవ్వడం తో మధ్యాహ్న భోజనం లో నెలకొన్న సమస్య లను వినతిపత్రం జిల్లా విద్యాశాఖ అధికారికి ఇచ్చి ధర్నా కార్యక్రమం విరమించడం జరిగిందన్నారు.

ఈ సందర్భంగా పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ పాల్గొని మాట్లాడుతూ.. ప్రభుత్వ బడి పిల్లలకు అందాల్సిన ఆహారం ఇదేనా..? అని తెలంగాణ సీఎంవోను డీమాండ్ చేశారు.అదే జిల్లా కలెక్టర్, రాష్ట్ర ఏమ్మెల్యే, ఎంపీ, మంత్రుల కాని వారి పిల్లలు,కాని ఇ భోజనం తింటారా? ప్రశ్నించారు. నేడు ఖమ్మం నగరం లో ప్రభుత్వ పాఠశాలలో ఏజాన్సీ ద్యారా జిల్లా కేంద్రం గా ఉన్న ప్రభుత్వ పాఠశాలకు మధ్యాహ్న భోజనం ఏర్పాట్లు చేస్తున్నారు!కాని నాసిరకమైన ఉడికి ఉడకని ఆహారం తో విద్యార్థుల ప్రాణాలు పోతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు.పరివేక్షణ చేయాల్సిన జిల్లా అధికారులు విద్యార్థులు కడుపు నొప్పి, వామథింగ్స్ తో బాధ పడుతున్న పట్టించు కోవడం లేదన్నారు. పాఠశాల విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన బ్రేక్ ఫాస్ట్ స్కీంను కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి కారణం లేకుండానే రద్దు చేసిందన్నారు. ఇప్పుడు పిల్లలకు సరైన భోజనం దొరకడం లేదన్న వార్తలను చూస్తుంటే భయంకరంగా ఉందిని . పాఠశాలల్లో పెడుతున్న భోజనంపై వీలైనంత త్వరగా సమీక్షించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు స్పందించి ఎజాన్సీ విధానం రద్దు చేసి, ఎస్సి, ఎస్టీ, బీసీ మైనారిటీ గురుకులాలు, వసతి గృహాలను జిల్లా అధికారులు రెగ్యులర్ గా పర్వేక్షణ చేసే విదంగా చర్యలు చేపట్టాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున్న ఉద్యమం చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు,సాయి, అనిల్, అఖిల్, సంతోష్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ ప్రాంతాల్లో వంట గ్యాస్ వెతలకు పరిష్కారమేంటి

## లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి

ఖమ్మం బ్యూరో, నవంబర్ 28 (వాయిస్ టుడే): సుదూర ప్రాంతాల్లోని కొండా కోనల్లో నివసిస్తున్న ఆదివాసీ, గిరిజనులకు వంట గ్యాస్ సౌకర్యం కల్పించడం, తిరిగి సిలిండర్లలో ఎల్ పీజీ గ్యాస్ నింపించుకునేందుకు పడుతున్న కష్టాలకు పరిష్కార చర్యలు ఏం తీసుకుంటున్నారని.. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో గురువారం ప్రశ్నించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా ఈ మేరకు ప్రశ్నను సంధిస్తూ.. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (పీఎంయూవై) పథకం ద్వారా గిరిజనులకు ఏ మేరకు లబ్ధి చేకూరిందని అడిగారు. దీనికి కేంద్ర పెట్రోలియం, సహజవాయువులు, పర్యాటక శాఖల సహాయ మంత్రి సురేష్ గోపి లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. 2016 లో ఈ పథకం ప్రారంభించబడిందని.. వృద్ధ మహిళలు, ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రంలోని ఆదివాసీ ప్రాంతాల వారికి వంట గ్యాస్ సౌకర్యం కల్పించడ%శీ% ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ ఏడాది నవంబర్ 1 నాటికి ఉజ్వల యోజన ద్వారా దేశంలో 3.13 కోట్ల కనెక్షన్లు



ఇవ్వగా..ఇందులో తెలంగాణలో మొత్తం 11.85 లక్షల మంది ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చినట్లు వివరించారు. తెలంగాణలో జిల్లాల వారీగా గణాంకాలను వెల్లడించగా ఇందులో ఖమ్మంలో 83,176 కనెక్షన్లు, భద్రాద్రి కొత్తగూడెం లో 71,556మందికి లబ్ధి చేకూరినట్లు తెలిపారు. వీరి సౌకర్యార్థం గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ షిప్ ల ద్వారా..ఎల్ పీజీ రీ ఫీలింగ్ వేగిరం చేశామని, సబ్సిడీని కొనసాగిస్తున్నామని తెలిపారు. అర్హులందరికీ లబ్ధి చేకూరేలా.. సామూహిక అవగాహన శిబిరాలతో చైతన్య పరుస్తున్నామని వివరించారు.

### వంట నూనె ధరల పెంపుతో సామాన్యులపై భారం..

ఇటీవల దేశంలో వంట నూనెల ధరలు పెరగడానికి కారణమైన అంశాలను కేంద్ర ప్రభుత్వం గుర్తించిందా..? అని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. వంట నూనెల ధరల పెంపుతో సామాన్యులు, చిరు వ్యాపారులపై భారం పడుతోందని పేర్కొన్నారు. దీనికి గాను.. కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ప్రజా పంపిణీ శాఖల సహాయ మంత్రి నిముబెన్ జయంతి భాయ్ బంభానియా లిఖితపూర్వక సమాధానమిచ్చారు. వంట నూనెల దేశీయ ఉత్పత్తి 57శాతం తగ్గిందని, దిగుమతుల కారణంగా ధరలు పెరిగాయని తెలిపారు. అంతర్జాతీయ, దేశీయ ధరలను కేంద్ర ప్రభుత్వం నిశితంగా పర్యవేక్షిస్తోందని చెప్పారు. నూనె గింజల ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు వివిధ ఎడిబుల్ ఆయిల్ ల పై బేసిక్ కస్టమ్స్ డ్యూటీ (బీసీడీ)ని రైతులకు అనుకూలంగా మార్చినట్లు తెలిపారు. వినియోగదారులు, రైతులు, వంటనూనె పరిశ్రమల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని.. ధరలు అందుబాటులోకి తెచ్చేందుకు విధానపరమైన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.



## ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో పూలే వర్ధంతి కార్యక్రమం

ఏలూరు,నవంబర్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి) ఈనెల 19 నుంచి 30వ తేదీ వరకు దేశభక్తి రాజ్యాంగం పేరుతో చైతన్య సదస్సుల కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సదస్సు నిర్వహించారు. సామాజికవేత్త సంస్కర్త కామన్ స్కూల్స్ ఏర్పాటు చేసిన, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే భర్త జ్యోతిరావు పూలే 134వవర్ధంతి, సామ్యవాద సిద్ధాంతకర్త, కార్ల మార్క్స సన్నిహితుడు ఫ్రెడరిక్ ఎంగెల్స్ 204 వ జయంతి కార్యక్రమాలు జరిగాయి. క్రమానికి కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ గిరిబాబు అధ్యక్షత వహించారు. అతిథులుగా హాజరైన బోఫ్ జాతీయ అధ్యక్షులు దేవరకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1827 లో పూనె లో జన్మించిన పూలె సామాజిక న్యాయం గురించి చేసిన కృషి కి ఆద్యుడు అయ్యాడు అన్నారు. కామన్ స్కూల్ విధానం కు పునాది వేశారని అన్నారు. ఏ వి ఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహరావు ఫ్రెడరిక్ ఎంగెల్స్ జీవితం గురించి వివరించారు. రాజ్యాంగం పై నిర్వహించిన పోటీలలో బహుమతి పొందిన ఎస్ కె అబ్దుల్ మదీన్, కె. పూర్ణ కుమారి, కె. లోకేష్ కుమార్, ఎం. అవంతి, జె . రంజిత్ కుమార్, కె. వెంకట లహరి, జీవన్, నవ్య, వెంకటేష్, కృపా జ్యోతి, లకు రాజ్యాంగం పుస్తకాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు.

## ఆర్.టి.ఐ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

కామారెడ్డి వాయిస్ టుడే నవంబర్ 28: కామారెడ్డి జిల్లా బిబిపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ, ప్రాంగణంలో,పి. మేఘవర్ణ, (బాలికల పాఠశాల ఉపాధ్యాయురాలు,) తల్లి( కొమ్ము రమ్య) జ్ఞాపకార్థం, 20 మంది బీదవాళ్లకు ఆర్టిఐ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, (ఎం.పీ.డీ.వో.) పూర్ణ చంద్రోదయ కుమార్. పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దానగుణం అందరూ అలవర్చుకోవాలని, ప్రతి ఒక్కరు దయాగుణం కలిగి ఉండాలని. దుప్పట్లు పంపిణీ చేసిన ఉపాధ్యాయురా లును అభినందించారు. ఆర్టిఐ. మండల అధ్యక్షులు. నాంపల్లి.మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం వల్ల, సమాజంలో మనుషుల విలువ పెరుగుతాయని, అన్నారు. ఇట్టి కార్యక్రమంలో.ఈ.వో. రమేష్. (హెచ్. ఎం)రామేశ్వర్ రెడ్డి. ఆర్టిఐ కార్యదర్శి' పండ్ల హనుమంతు. జిపి కారోబార్ సిద్ధరాములు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా పూలే వర్ధంతి..



నెల్లూరు, సెప్టెంబర్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి): పూలే వర్ధంతి పురస్కరించుకొని స్థానిక స్టోన్ హౌస్ పేట,ఆర్ఎస్ఆర్ నగర పాలక ఉన్నత పాఠశాల లో మురిగిపూడి ట్రస్ట్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు సతీష్ కుమార్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. ముందుగా పూలే చిత్ర పటానికి మాల వేసి నివాళులు అర్పించారు. సతీష్ కుమార్ మాట్లాడుతూ జ్యోతిరావ్ పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారని అన్నారు. 1873 సెప్టెంబరు 24న, ఫులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చు అన్నారు. పూలే ఆయన భార్య సావిత్రిబాయి ఫులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు అని కొనియాడారు. మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడు. ఫులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించినట్లు తెలిపారు. వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించారన్నారు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ఈ జంట ఉన్నట్లు సతీష్ కుమార్ తెలిపారు. విద్య విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా పూలే అని అటువంటి గొప్ప వ్యక్తులను ఎప్పటికీ మరవరాదని సతీష్ కుమార్ విద్యార్థులకు హితవు పలికారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ బాబు ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జ్యోతీరావు పూలే కి ఘన నివాళి



రాజమహేంద్రవరం, నవంబర్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి): బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు జ్యోతీరావు పూలే అని జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్నరాముడు పేర్కొన్నారు.గురువారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జ్యోతీరావు పూలే వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు, డిఆర్ఓ సీతారామమూర్తి తో కలసి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ జ్యోతీరావు పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి వారి హక్కుల కోసం పోరాటం చేసిన మహనీయులన్నారు. విద్య, సామాజిక సంస్కరణలు, ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. జిల్లా రెవెన్యూ అధికారి టి.సీతారామమూర్తి మాట్లాడుతూ జ్యోతిరావు పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకుడని, తన జీవితాంతం బాలికల విద్య కోసం పోరాడరన్నారు. అభాగ్యులైన పిల్లల కోసం అనాథాశ్రమాన్ని ప్రారంభించి సమాజాభివృద్ధికి కృషి చేశారన్నారు.కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి టి.సీతారామమూర్తి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి కె.ఎన్ జ్యోతి, బీసీ సంక్షేమ శాఖ అధికారి సత్య రమేష్,జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రగ్స్ నియంత్రణకై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం బ్యూరో, నవంబర్ 28 (వాయిస్ టుడే ): జిల్లాలో మాదకద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణ ప్రాధాన్యత అంశంగా అధికారులు పని చేయాలని, ఈ దిశగా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాబోయే 3 నెలల పాటు డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ, వీటి వల్ల కలిగే దుష్పరిణామాలపై విస్తృత ప్రచారం నిర్వహించుటకు ప్రాధాన్యతనిస్తూ కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ప్రతి మండలంలో బృందాలు ఏర్పాటు చేస్తూ, వారానికి 2 విద్యా సంస్థలను సందర్శిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై సామాజిక మాధ్యమాలను వినియోగించుకుంటూ క్యాంపెయిన్ చేపట్టాలని అన్నారు. డ్రగ్స్ వాడకం మనిషిపై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలిపే వీడియోలను గ్రామ వాట్సాప్ గ్రూప్ లలో ప్రచారం చేయాలని అన్నారు. మనకు



అందుబాటులో ఉన్న స్పీకర్లను గుర్తించి డ్రగ్స్ వల్ల ఆరోగ్యానికి, కుటుంబానికి , ఆర్థికంగా కలిగే నష్టాలను వివరించే విధంగా అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. సోమవారం నాటికి అవగాహన కార్యక్రమాల్లో ఏం మాట్లాడాలో నిపుణులతో మాట్లాడి ఫైనల్ చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. జిల్లాలోని డిగ్రీ, జూనియర్ కళాశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, ఉన్నత పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు.

డి- అడిక్షన్ సెంటర్ ఏర్పాటుకు అనువైన భవనం గుర్తించాలని, మాదకద్రవ్యాలు, డ్రగ్స్ అలవాటు ఉన్న వారిని అక్కడ చేర్పించి వారికి అవసరమైన చికిత్స అందించేందుకు ఏర్పాటు చేసి దాని నిర్వహణ బాధ్యతలను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించేలా ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డ్రగ్స్ కు బానిసలు అయిన యువకులు, పిల్లలపై కేసులు నమోదు కాకుండా వారి భవిష్యత్తు దృష్ట్యా అవసరమైన కౌన్సిలింగ్ చేసి డి అడిక్షన్ సెంటర్ ద్వారా డ్రగ్స్ వాడకం బానిసత్వం పోయేలా చర్యలు తీసుకోవాలని, డి అడిక్షన్ కేంద్రంలో చేరే వ్యక్తుల వివరాలు బయట ఎక్కడ తెలియకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్పోకెన్ ఇంగ్లీష్ కు అరగంట, క్రీడలు ఆడేందుకు అరగంట షెడ్యూల్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. సమీక్ష లో అదనపు కలెక్టర్, మాట్లాడుతూ, ప్రతి మండలంలో డ్రగ్స్ నియంత్రణ కోసం అవగాహన కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను వివరించేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, డి.డబ్ల్యూ.ఓ. రాంగోపాల్ రెడ్డి, మధిర షేర్ ఎన్.జి.ఓ. డైరెక్టర్ జి. గోపాల్ రెడ్డి, కౌన్సిలర్ లు గోపాల్ స్వామి, ఎం. హనుమంతరావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

ఖమ్మం బ్యూరో, నవంబర్ 28 (వాయిస్ టుడే): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్.ఎఫ్.ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగర కేంద్రంలోని ఇందిరానగర్ హై స్కూల్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు విద్యా వ్యవస్థను రేవంత్ రెడ్డి ప్రభుత్వం భ్రష్టు పట్టిస్తుందని, అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రోజుకో జిల్లాలో ఫుడ్ పాయిజన్ అయి , విద్యార్థులు అస్వస్థకు గురవుతున్నారు అని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నాసిరకం భోజనం వలన ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు పిట్టల్లా రాలిపోతుంటే ప్రభుత్వం కళ్ళు ఉండి చూడలేని గుడ్డి వాడిలా వ్యవహరిస్తుంది. అని విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వానికి కచ్చితంగా తెలంగాణ మేధావి, విద్యార్థి లోకం బుద్ధి చెబుతుంది అని తెలియజేశారు. రాష్ట్రంలో రోజురోజుకు ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు వెలుగు చూస్తున్న, ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని, వంకిడి ఘటనలో విద్యార్థిని చనిపోయిన కూడా, ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని, తక్షణమే రాష్ట్రంలో విద్య వ్యవస్థ పై ముఖ్యమంత్రి రివ్యూ చేసి ఈ తరహా ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .... నారాయణపేట ,మణుగూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై సమగ్రా విచారణ జరిపించాలని ఘటనకు కారకులైన వారిని శిక్షించాలని కోరారు. రాష్ట్రంలో నాసిరకం బియ్యం నిత్యవసర సరుకులు అందించకుండా అధికారులు తనిఖీలు చేపట్టాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సమరశీల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాజు నగర ఉపాధ్యక్షుడు వినోద్, మహేష్ , వీరేందర్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన దీక్ష దివస్

### మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు



ఖమ్మం బ్యూరో, నవంబర్ 28 (వాయిస్ టుడే ) మలి దశ తెలంగాణ ఉద్యమంలో 29 నవంబర్, 2009 తెలంగాణ చరిత్రలో లిఖించదగిన రోజని బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. ఆ రోజున ఉద్యమ నేతగా కేసిఆర్ చేపట్టిన "దీక్ష దివస్" ఉద్యమాన్ని మలుపు తిప్పిందన్నారు. రాష్ట్ర సాధన ధ్యేయంతో ఆమరణ నిరాహార దీక్షకు దిగిన కేసిఆర్, "తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో" అంటూ నినాదంతో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన ఘనత వారిదన్నారు. తెలంగాణ ప్రజల్ని ఐక్యం చేసి ఏకతాటి మీదకు తీసుకువచ్చిన తెలంగాణ ఉద్యమ సారధి కెసిఆర్, రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టి నేటితో ఉద్యమ విజయానికి పదిహేనేండ్లు పూర్తయిందన్నారు. మహాత్మ గాంధీ స్ఫూర్తితో గల్లీ నుండి ఢిల్లీ వరకు ప్రజలను కదిలించి, ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన కెసిఆర్‌ను ఆయన కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కొరకు నాడు తెలంగాణ విద్యార్థి లోకం, ఉద్యమకారులు, ఉద్యోగులు, అమరులు నిరంతరం తమ వాణి వినిపించారన్నారు. 15వ లోక్‌సభలో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టినపుడు, తాను ఎంపీగా ఉండి తెలంగాణ బిడ్డగా తొలి ఓటు వేసానన్నారు. దీక్ష దివస్ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జరిగే కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఉద్యమ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని కోరారు.



## ఎడవెల్లి యోగానంద లక్ష్మీ నరసింహుడికి 4 కోట్ల 75 లక్షలు

### జీఓ జారీ చేసిన ప్రభుత్వం – డిప్యూటీ సీఎం భట్టికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కందిమల్ల వీరబాబు



ముదిగొండ మండలం నవంబర్ 28 వాయిస్ టుడే: ఎడవెల్లి యోగానంద లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో అభివృద్ధి పనుల కోసం కందిమల్ల వీరబాబు,ఎడవల్లి మాజీ సర్పంచ్ చెరుకుపల్లి వెంకటేశ్వర్లు,ఎడవల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతగాని కాశయ్య, ముదిగొండ మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు చెరుకుపల్లి రాంబాబు గ్రామ పెద్దలు,గ్రామ కాంగ్రెస్ నాయకుల సహకారం చొరవతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నాలుగు కోట్ల డెబ్బై నాలుగు లక్షల యాభై వేల రూపాయలతో ఆలయ అభివృద్ధి పనుల కోసం జీఓ జారీ చేయడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మధిర నియోజక వర్గ బీ బ్లాక్ అధ్యక్షులు కందిమల్ల వీరబాబు డిప్యూటీ సీఎం కి గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా చేయలేని పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరంలోనే చేస్తుందని మధిర నియోజకవర్గ వ్యాప్తంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క సారధ్యంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది అని తమ గ్రామ ఎడవెల్లి యోగానంద లక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించినందుకు ఎడవెల్లి గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
శుక్రవారం, 29 నవంబరు 2024



## జ్యోతిరావు పూలే పూలమాలలు వేసి నివాళ్లు అర్పించిన బీసీ నేతలు

కామారెడ్డి వాయిస్ టుడే నవంబర్ 28: బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతిని కామారెడ్డి మున్సిపల్ దగ్గర్లో ఉన్న విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించినాము ఇట్టి కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివరాములు నేత ముఖ్య అతిథిగా వచ్చి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు సామాజిక బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు సామాజిక ఉద్యమకారుడు మన జ్యోతిరావు పూలే గారు వర్ధంతి సందర్భంగా ఆయనకు ఇవే మా నివాళులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంటరానితనాన్ని రూపుమాపడానికి కృషి చేసిన సామాజిక సంఘసంస్కర్త మహిళ విద్యాభివృద్ధికి అనేక మార్గదర్శి నిత్యస్ఫూర్తిదాత సమాజంలోని కుల పరమైన పరమైన విపక్షతను అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని ధారపోసిన మహనీయులు మన ప్రపంచానికి విద్య ధార పోషణ దాత మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు .బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివరాములు నేత. జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ రాజయ్య. హాజీ అబ్దుల్ అజీజ్. జిల్లా యూత్ అధ్యక్షులు ఐరేని సందీప్ కుమార్. జీవీఎం విటల్. మ్యాదరి సంఘం జిల్లా అధ్యక్షులు .ఏ కిషన్ జిల్లా సహాయ కార్యదర్శులు ఎం రవికుమార్. పి ప్రవీణ్ కుమార్. బహుజన సంఘాల జిల్లా కార్యదర్శి ఖ్యాతం సిద్ధ రాములు .అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు.కొత్తపల్లి మల్లయ్య .అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు. కే గంగారం .ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు అరవింద్ కుమార్. భూమయ్య. బహుజన కుల సంఘాల వారు పాల్గొన్నారు.




## సైబర్ క్రైమ్ అవేర్ నెస్ కార్యక్రమం

**కాకినాడ జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో పైడ కాలేజ్ పటవలలో ఏర్పాటు**

కాకినాడ, నవంబర్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి) : సైబర్ క్రైమ్ పై పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కాకినాడ జిల్లాలో విద్యార్థిని, విద్యార్థులలో అలాగే ప్రజలలో సైబర్ నేరాల గురించి చైతన్యం తీసుకురావడానికి, కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కాకినాడ డి.ఎస్.పి రఘువీర్ విష్ణు ఆధ్వర్యంలో పైడ కాలేజ్ పటవల లో గురువారం సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో కాకినాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చైతన్య కృష్ణ , కోరంగి ఎస్ఐ , సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి రఘువీర్ విష్ణు విద్యార్థులకు డిజిటల్ అరెస్ట్, స్టాక్ మార్కెట్ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, ఎంప్లాయిమెంట్ ఫ్రాడ్, కేవైసీ ఫ్రాడ్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వివిధ సైబర్ నేరాలకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు వీడియోలు మరియు పోస్టర్‌లు చూపించారు. ఇవి వాట్సాప్ గ్రూపులు మరియు ఇతర ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా సోషల్ మీడియాలో ప్రసారం చేయబడతాయని డి.ఎస్.పి రఘువీర్ విష్ణు తెలిపారు.

## నాణ్యతలేనిది ప్రభుత్వానికా.. పట్టించుకోని అధికారులకా

**శైలజ బాధిత కుటుంబానికి బాధ్యత వహించండి**

**శ్రీకాంత్ విద్యార్థి సంఘం నాయకులు మావురం**



కామరెడ్డి వాయిస్ టుడే నవంబర్ 28: కేజీబీవీని మొదలుకొని వర్సిటీల వరకు ఉడికి ఉడకని భోజనం మెనూ తుంగలో తొక్కి విద్యార్థుల కడుపు మార్చుతున్న వైనం ప్రభుత్వ పాఠశాలలు వసతి గృహాలలో పేద విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందిస్తున్నామని ప్రభుత్వం చెప్పే మాటలకు గ్రౌండ్ లెవెల్ లో పరిస్థితులకు పొంతన లేకుండా పోయింది కొన్నిచోట్ల చాలా మెత్తగా మధ్యాహ్న భోజనం తీరేది తినేందుకు విద్యార్థుల ఇబ్బందులు తింటే అస్వస్థత ఆస్పత్రి పాలు పలు ప్రభుత్వ పాఠశాలలో దుస్థితి. ఒక వైపు నాసిరకం భోజనం వడ్డిస్తే సంబంధిత అధికారులపై చర్యలు, తప్పవంటూ ఇటీవల బాలల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించినప్పటికీ ప్రభుత్వ పాఠశాలలో వసతి గృహాలలో నాసిరకం భోజనంతోని విద్యార్థుల కడుపు మాడుస్తున్నారు కొమరం భీం జిల్లా వాకండి ఆశ్రమ పాఠశాలలో సెప్టెంబర్ 30న మధ్యాహ్న భోజనం వికటించి 50 మంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారు అని తెలిసిందే వీరిలో శైలజ అనే గిరిజన విద్యార్థిని మృతి చెందింది ఈ విషాద ఘటన మరువక ముందే మాగనూరు జడ్పీ పాఠశాలలో మళ్లీ అదే తీరుగా ఫుడ్ పాయిజన్ కావడం విద్యార్థులు ఆసుపత్రి పాలు కావడం చాలా బాధాకరమని తెలంగాణ స్టూడెంట్ పరిషత్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ ఓ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ ఇకనైనా అధికారులు నామమాత్రపు తనిఖీలు కాకుండా పూర్తి బాధ్యతతో పర్యవేక్షించాలని లేనియెడల తెలంగాణ స్టూడెంట్ పరిషత్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# కమ్యూనిస్టుల ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం

**బి వెంకట్, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే నవంబర్ 28: భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), కొత్తగూడెం పట్టణ 8వ మహాసభలు కొత్తగూడెం పట్టణం స్థానిక ప్రగతి నగర్ లో జిబి నాగరాజు నగర్, రింగు వెంకటయ్య ప్రాంగణంలో నిర్వహించారు. మహాసభలకు జునుమాల నగేష్, సందకూరు లక్ష్మి, అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. మహాసభలకు ముఖ్యఅతిథిగా పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్ హాజరై మాట్లాడుతూ కమ్యూనిస్టుల ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం అవుతాయని అన్నారు. ప్రజా పునాదిని విస్తరింపజేసేలా, వామపక్ష ప్రజాతంత్ర సంఘటన నిర్మాణం లక్ష్యంగా పార్టీ నిర్మాణం పటిష్టం చేయడానికి అన్ని స్థాయిల్లో కార్యకర్తలు పని చేయాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక నిరంకుశ విధానాలతో పాలన సాగిస్తున్నాయన్నారు. బిజెపి,ఆర్ఎస్ఎస్ తదితర హిందూ మతోన్మాద శక్తులు వామపక్ష నాయకుల పైన, ప్రజాతంత్ర వాదుల పైన దాడులు చేస్తున్నారని ఈ తరుణంలో వాటిని సమర్థవంతంగా తిప్పికొట్టే విధంగా పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేసుకోవాలని సూచించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల ప్రభుత్వమనీ, కార్పోరేట్లకు పన్ను మినహాయింపులిస్తూ, పేదల నుండి పెద్ద మొత్తంలో పనులు వసూలు చేస్తున్నారని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ హయాంలో, నిత్యవసర వస్తువుల ధరలు, ఇంధన ధరలు పెరిగిపోతున్నాయని, నిరుద్యోగం,పేదరికం, అవినీతి, దోపిడీ, పీడన, అసమానతలు తీవ్రంగా పెరిగిపోతున్నాయన్నారు. పేదలు, అభివృద్ధికి అత్యంత దూరంగా ఉన్న దళితులు, గిరిజనులు, ఇతర వెనుకబడిన సామాజిక తరగతులకు చేస్తున్న అన్యాయం, కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వ సంపద, వనరులను దోచిపెడుతున్న తీరును ఎండగట్టారు. గడిచిన పదేళ్ల కాలంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక యువత తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం దేశంలో ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ భర్తీచేసేందుకు ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోందని విమర్శించారు. అసమానతల్లేని అభివృద్ధి కోసం దేశంలో, రాష్ట్రంలో, జిల్లాలో అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎం ఉద్యమిస్తోందని ,కేంద్రంలో బిజెపి ఇచ్చిన వాగ్ధానాలేవీ అమలు చేయడం లేదని, రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డారు. రైతులకు, మహిళలకు, ఉద్యోగులకు, విద్య, వైద్య రంగాలకు బడ్జెట్ కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం చేసిందని ధ్వజమెత్తారు. నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. ధరలు తగ్గించకపోతే మీ సంగతి చూస్తామని సభా వేదిక నుంచి హెచ్చరించారు. ప్రభుత్వ విద్యను అందుబాటులోకి తీసుకు రాకుండా, ఎన్ఇపి పేరుతో కేంద్రం పేదలకు విద్యను దూరం చేయాలని చూస్తోందని విమర్శించారు. మరోవైపు ఉపాధి హామీ నిధుల్లో కోత విధిస్తూ నిర్వీర్యానికి కుట్ర పన్నిందని దుయ్యబట్టారు. జిల్లాలో మూతపడిన పరిశ్రమలను తెరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. నీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి, రైతులకు సాగు నీరు అందించాలని కోరారు. పార్టీ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి లిక్కి బాలరాజు కొత్తగూడెం పట్టణంలో గతంలో నిర్వహించిన కార్యక్రమాల సమీక్ష, భవిష్యత్ కర్తవ్యాల డాక్యుమెంటును ప్రవేశపెట్టారు. భవిష్యత్తులో మహాసభలో కొత్తగూడెం పట్టణ అభివృద్ధికి సంబంధించిన పలు తీర్మానాలు చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి అని అన్నవరపు కనకయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. గ్యారంటీల పేరుతో అధికారం చేతికి ఉంచుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందన్నారు. ఇల్లు లేని పేదలందరికీ ప్రభుత్వ ఇండ్లు ఇవ్వాలని, ఇండ్ల స్థలం లేని పేదలందరికీ ఇల్లు కట్టుకునేందుకు ఆర్థిక సహకారం అందించాలని కోరారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, పార్టీ మాజీ కొత్తగూడెం మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ జునుమాల నగేష్, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, కొత్తగూడెం పట్టణ నాయకులు డి వీరన్న, సందుకూరు లక్ష్మి, నందిపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా గుగులోతు రాంబాబు నాయక్

**సిద్దిపేట జిల్లాలో అన్ని వర్గాల ప్రజలకు గిరిజనులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాను రాంబాబు నాయక్**



వాయిస్ టుడే ప్రతినిధి నవంబర్ 29 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం మోత్కపల్లి పెద్ద తండాకు చెందిన గూగులోతు రాంబాబు నాయకులు బీసీ ఎస్టీ ఎస్సీ మైనార్టీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా నియమించినట్టుగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొత్త విజయభాస్కర్ తెలిపారు ఈ సందర్భంగా కొత్త విజయభాస్కర్ మాట్లాడుతూ ఈరోజు నుండి గోగులోతు రాంబాబు నాయక్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపడతారని తెలియజేశారు ఈ సందర్భంగా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన గుగులోతు రాంబాబు నాయక్ మాట్లాడుతూ గిరిజన వ్యక్తికి ఈ అవకాశం ఇవ్వడం వల్ల అన్ని వర్గాలకు న్యాయం చేకూరే విధంగా తన వంతు పాత్ర పోషిస్తానని అంతేకాకుండా సిద్దిపేట జిల్లాలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలకు ఏ విధమైన సహాయ సహకారాలైన తన వంతుగా చేస్తానని ఎవరికి ఏ ఆపద వచ్చినా కూడా ముందుండి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా తెలిపారు ఒక గిరిజన వ్యక్తికి బీసీ ఎస్టీ ఎస్సీ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు పదవి రావడం పట్ల గిరిజన నాయకులు సంతోషం వ్యక్తం చేశారు అంతేకాకుండా రాంబాబు నాయక్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే డాక్టర్ బాబు సాహెబ్ అంబేద్కర్ అబ్దుల్ కలాం కొమరం భీమ్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలోని బిసి ఎస్టి ఎస్సి మైనార్టీ వర్గాలకు సేవ చేస్తానని నాపై నమ్మకం ఉంచి ఈ పదవి అప్పగించినందుకు ఎల్లవేళలా కాపాడుకుంటారని నాపై ప్రేమతో ఈ పదవి తెలియజేసినందుకు రాష్ట్ర అధ్యక్షులకు మరియు బిసి ఎస్సి, ఎస్టీ మైనార్టీ వర్గాలకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు వివిధ జిల్లా అధ్యక్షులు మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కామారెడ్డి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సైకిళ్లు పంపిణీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి వాయిస్ టుడే నవంబర్ 28: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పేద బాలికలకు ఏంపవరింగ్ గర్ల్ స్టూడెంట్స్ పథకంలో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్, మరియు వెల్జాన్ సంస్థల సంయుక్త సహకారంతో ఉచిత 5 సైకిల్స్ వివిధ పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు, ఇందు ప్రియ మాట్లాడుతూ, రంగాల్లో సమాజ హిత, సంక్షేమ, ఆర్థిక, విద్యా, వైద్య రోటరీ క్లబ్ కామారెడ్డి వారు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని, ముఖ్యంగా విద్యారంగంలోని పేద విద్యార్థినిలకు ఉచిత సైకిల్స్ ఇవ్వడం బాలికా సాధికారిత కై కృషి చేయడం సంతోషకరమని, విద్యార్థినులు బాగా చదువుకొని మంచి ప్రయోజకులై సమాజానికి తమ వంతు సేవ చేయాలని సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో, క్లబ్ అధ్యక్షులు, రాజనర్సింహారెడ్డి, ప్రతినిధులు శంకర్, నాగ భూషణం, సత్యం, సుధాకర్ రావు, వెంకటరమణ, బాపురెడ్డి, సంతోష్ కుమార్, తల్లిపాల్గొన్నారు.

## బాలసదనంలో ఆరోగ్య శిబిరం

కామారెడ్డి వాయిస్ టుడే నవంబర్ 28 : పట్టణ కేంద్రంలోని బాలసదనంలో ఈరోజు ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగిందని బస్తీ ధావఖాన మెడికల్ ఆఫీసర్ డా.విశ్వనాథ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. బాలసదనంలోని పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని అవసరమైన విద్యార్థులకు మందులు అందించామని అన్నారు. ఎప్పుడైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వైద్యులను సంప్రదించాలని బాలసదనం సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో బస్తీ దావఖాన వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చెయ్యాలి

**ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి..**

**ఉద్యోగ భద్రత కల్పించాలి..**

**కనీస వేతనాలు 36,500 అమలు చేయాలి..**

**-ఏఐటీయూసీ రాష్ట్ర నేత రావులపల్లి రవీంద్రనాథ్ డిమాండ్..**



కాకినాడ, నవంబర్,28 (వాయిస్ టుడే ప్రతినిధి): ఆప్కాస్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను తక్షణమే పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఏ ఐ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటియుసి) కాకినాడ జిల్లా కౌన్సిల్ సమావేశం గురువారం కాకినాడలో స్థానిక స్థానం మూర్తి నగర్ లో పి.ఆర్ భవన్ లో పెద్ది రెడ్ల అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ మాట్లాడుతూ రోజు రోజుకి పెరుగుతున్న నిత్యవసర అధిక ధరలకు అనుగుణంగా సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, కనీస వేతనాలు 36,500 రూపాయలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, సంక్షేమ బోర్డుని యధావిధిగా కొనసాగించాలని, సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆయన అన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పట్టించుకోవడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని, అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఆర్టీసీ, సివిల్ సప్లై హమాలీ, మెడికల్ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఆయన అన్నారు. పోరాడి సాధించుకున్న 42 కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్ గా కుదించడం వల్ల పరిశ్రమంలో యూనియన్లు పెట్టుకునే హక్కులు గాని, కనీస వేతనం అమలు కానీ, పనివేళల్ల సమయపాలన సక్రమంగా అమలయ్యే హక్కులను కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. కార్మికులకు ప్రమాదకరమైన, అతి దుర్మార్గమైన ఈ నాలుగు లేబర్ కోడ్స్ లను తక్షణమే రద్దు చేయాలని ఆయన అన్నారు. పాలన మారిన ప్రభుత్వ విధానాలు మారలేదని, కార్మికుల పరిస్థితి పెనం పై నుండి నేరుగా పొయ్యిలో పడ్డ చందంగా మారిందని, గత ప్రభుత్వానికి కన్నా ఈ ప్రభుత్వం అత్యంత దారుణంగా ఉందని అధికారంలో రాగానే వాలంటరీలను తొలగించారని, ప్రభుత్వం మద్యం అమ్మిన ఎంప్లాయిస్ ను తొలగించారని, రాజకీయ కక్ష సాధింపులు చేస్తూ కార్మికులను వేధింపులకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజన పథకం స్కీం కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఆటో,హమాలీ, వీధివిక్రదారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, మున్సిపల్ పారిశుధ్య కార్మికుల్లో రిటైర్మెంట్ అయినా లేదా సాధారణ మరణం చెందిన వారి స్థానంలో వారి కుటుంబీకులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఆయన అన్నారు. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ ఏఐటీయూసీ అనుబంధ ప్రజా సంఘాల జిల్లా మహాసభలో త్వరలో జరుగుతామని, కాకినాడ జిల్లా ఏఐటీయూసీ జిల్లా మహాసభ జనవరి చివరినాటికి జరుగుతామని కార్మికుల సమస్యలపై వారి శ్రేయస్సు కోసం నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక సంఘం ఏఐటీయూసీ అని ఆయన అన్నారు. కార్యక్రమంలో కోశాధికారి కే. బోడకొండ, బొబ్బిలి శ్రీనివాసరావు, బొత్స శీను, పప్పు ఆదినారాయణ, కేశవరపు అప్పలరాజు, ఎస్ రామకృష్ణ, వెలుగుబంట్ల శ్రీనివాసరావు, నాయక్, తుపాకుల లక్ష్మీనారాయణ, కన్నా, బంగారు రాజేష్, రామయ్య, మోహన్, సోంబాబు, అనిల్, అన్నవరం,తదితరులు పాల్గొన్నారు.